WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, అక్టోబర్ 18, 2024 | సంపుటి - 21 | సంచిక 30 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది

### బిజెపి మత రాజకీయాలు చేస్తోంది



బిఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ

కెటిఆర్

02

- తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం మన పార్టీయే
- ఇది కెసిఆర్, కెటిఆర్‌దో కాదు.. తెలంగాణ ప్రజలది
- బిఆర్ఎస్‌వి సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్17(నినాదం:**

రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం.. ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది.. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు.

## మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం

### మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం

- మూడు నెలలు కెటిఆర్, హరీష్, ఈటెల అక్కడ ఉంటారా
- వారికి సకల సౌకర్యాలు కలిగించి ఉంచుతాం
- పేదలను తరిమి కొట్టేంత దుర్మార్గం చేయలేదు
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా
- మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సిఎం రేవంత్

తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.



02

**హైదరాబాద్,అక్టోబర్17(నినాదం):**

మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాల ను సీఎం వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

### కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్

**న్యూఢిల్లీ, నినాదం:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు.

4లో..

## పౌరసత్వ చట్టం సెక్షన్‌ఏ రాజ్యాంగబద్ధమే

### 4:1 మెజారిటీతో సమర్థించిన సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ,అక్టోబర్17(నినాదం):**

పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్‌ఏ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోమిశ్రా ధర్మాసనం 4:1 మెజారిటీతో రాజ్యాంగబద్ధతను సమర్థిస్తూ గురువారం తీర్పును వెలువరించింది.

2లో..



## కొమురం భీమ్, వాల్మీకిలకు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్, నినాదం:**

కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. భీమ్ పోరాటాన్ని తలచుకున్నారు. కొమురం భీమ్ చిత్రపటానికి నివాలు అర్పించిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు కూడా నివాళి అర్పించారు. అలాగే వాల్మీకి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. వాల్మీకి చిత్రపటానికి నివాలు అర్పించిన వారిలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు ఉన్నారు

## అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం

### హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, చంద్రబాబు



02

**చండీగఢ్ :** హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 చోట్ల బీజేపీ గెలుపొందింది.

## జివో నెంబర్ 29ని రద్దు చేయాలి

- మళ్లీ ప్రిలిమ్స్ నుంచి పరీక్షల వక్రియ
- పాత జివో ప్రకారమే ఎగ్జామ్ జరపాలని అభ్యర్థన
- పిసిసి చీఫ్, కెటిఆర్‌లతో విడివిడిగా అభ్యర్థుల భేటీ

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో గ్రూప్ – 1 మెయిన్స్ పరీక్షల వివాదం ముదురుతోంది. మెయిన్స్ వాయిదా వేయాలంటూ అభ్యర్థుల ఆందోళనతో నగరంలో వాతావరణం హీటెక్కింది. అటు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కీలక నేతలతో అభ్యర్థులతో భేటీ కావడంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. గ్రూప–1 అభ్యర్థులు అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ నేతలను కలవడం చర్చనీయాంశంగా మారింది. గాంధీ భవన్ లో గ్రూప్–1 అభ్యర్థులతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల డిమాండ్లను తెలుసుకున్నారు. జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు కోరారు.

2లో..





## దక్షిణ కొరియా శతృదేశమే

### ఉత్తర కొరియా రాజ్యాంగ సవరణ

02

**న్యూఢిల్లీ,అక్టోబర్17(నినాదం):**

ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య శత్రుత్వం ఇప్పటిది కాదు. ఇరుదేశాల మధ్య వైరం నేటికీ కొనసాగుతోంది. ఈక్రమంలో ఉత్తర కొరియా కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ కొరియాను శత్రుదేశంగా పరిగణిస్తూ తమ రాజ్యాంగంలో మార్పులు చేపట్టినట్లు ఉత్తర కొరియా తాజాగా వెల్లడించింది. 1991లో ఉత్తర` దక్షిణకొరియా దేశాల మధ్య జరిగిన కీలక ఒప్పందాన్ని కిమ్ సర్కారు రద్దు చేసుకోవాలని నిర్ణయించింది. అందులోభాగంగా తమ రాజ్యాంగంలో న్యాయపరమైన సవరణలు చేయల్సిఉందని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ఈ ఏడాది ప్రారంభంలో వ్యాఖ్యానించారు. అధ్యక్షుడి ఆదేశాల మేరకే రాజ్యాంగంలో మార్పులు చేసినట్లు పాగ్యాంగ్ వెల్లడిరచింది. దక్షిణ కొరియాను శత్రుదేశంగా పరిగణించడం అనివార్యమైన, న్యాయపరమైన చర్యగా కిమ్ సర్కార్ పేర్కొంది.

## రైల్ రిజర్వేషన్ కాల వ్యవధిలో మార్పులు

### 120 రోజుల నుంచి 60 రోజులకు కుదింపు
### నవంబర్ ఒకటో తేది నుంచి అమలు

**న్యూఢిల్లీ, నినాదం:** టికెట్ రిజర్వేషన్లకు సంబంధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా.. దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ నిబంధనల్లో మార్పులు చేసింది. నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే, ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి.

02

## రూ. 1200 కోట్ల కుంభకోణంపై దర్యాప్తు

### మహిళా ఐపీఎస్‌పై సీబీఐ కేసు నమోదు

**ముంబయి, నినాదం:** మహారాష్ట్రలోని ఓ మహిళా ఐపీఎస్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. రూ. 1200 కోట్ల కుంభకోణానికి సంబంధించిన దర్యాప్తు వ్యవహారంలో ఆమె ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడడమే అందుకు కారణంగా తెలుస్తోంది.

## 23వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం

### కీలక అంశాలను చర్చించనున్న కేబినేట్

**హైదరాబాద్, నినాదం:**

ఈ నెల 23వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించనుంది. హైడ్రా ఆర్డినెన్సుకు చట్టబద్ధత, రెవెన్యూ చట్టం, మూసీ బాధితులకు న్యాయం చేసే అంశం, వరద నష్టం, రైతు భరోసా అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆయా శాఖల నుంచి వివరాలు సిద్ధం చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

### అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి

**హైదరాబాద్,అక్టోబర్17(నినాదం):**

ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.



5లో..

## జమిలి ఎన్నికలకు వైసీపీ సిద్ధం

- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మాకు ఓకే..
- ప్రజల్లోకి మనం ధైర్యంగా వెళుతున్నాం
- అధికార టిడిపి ప్రజల్లోకి వెళ్లేందుకు జంకు
- ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చతికిల పడ్డారు
- దొంగకేసులతోనే పోలీసులకు సరిపోతోంది
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన జగన్

**అమరావతి, నినాదం:**

జమిలి ఎన్నికలు అంటున్నారని, అందువల్ల మనమంతా అందుకు సిద్దంగా ఉండాలని వైకాపా అధినేత వైస్ జగన్ అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన సన్నద్దం కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు తగిన సమయం ఉంటుందని, పార్టీని మరింత పటిష్టం చేయడానికి మంచి అవకాశం ఉంటుందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## ఎపిలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం

### పారిశ్రామిక వేత్తలకు సిఎం చంద్రబాబు ఆహ్వానం

రెడ్ కార్పెట్ స్వాగతం అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్



2లో..

# మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం



**మొదటిపేజీ తరువాయి**

మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండ పోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగి పోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?‘ అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

భూగరిష్ఠ పరిమితి చట్టాన్నివ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్టాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. ‘మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి‘ అని సీఎం ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 29ని రద్దు చేయాలి

పాత జీవో 55 ప్రకారం పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. పాత నోటిఫికేషన్ లో ఇచ్చిన 503 పోస్టులలో కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వవద్దన్నారు.పెంచిన 60 పోస్ట్ ల్లో మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా 503 పోస్ట్ ల్లో60 పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది). జీవో 29 , రిజర్వేషన్ల అంశాల్లో కోర్టు కేసులు పెండిరగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించి పరీక్షలు పెట్టాలని మహేష్ ను కోరారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ క్యాటగిరి ప్రకారం పరీక్షలు ఉండాలని అన్నారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల అభ్యర్థన మేరకు ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. సాయంత్రం వరకు దీనిపై తగిన సమాచారం ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు కేటీఆర్‌పై పీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేస్తారా..? అంటూ కేటీఆర్ కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కేటీఆర్ ను విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో నే.. డీఎస్సీ.. వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాలు. గ్రూప్స్.. పోలీసు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మీరు ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసి మిగులు రాష్టాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేశారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గ్రూప్ -1 అభ్యర్థులు సమావేశమయ్యారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా సర్కార్‌పై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు అభ్యర్థులు విన్నవించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల సమస్యలను కేటీఆర్ విన్నారు. అయితే గ్రూప్-1 మెయిన్స్‌ను రీ షెడ్యూల్ చేయాలని గత కొద్ది రోజుల నుంచి అభ్యర్థులు డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. కానీ కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదు. ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇదిలా ఉంటే ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్-1 మెయిన్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గత రాత్రి వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలువు అభ్యర్థులు మాట్లాడుతూ జీవో 29, జీవో 55పై ఎటూ తేల్చకుండా, తప్పుడు ప్రశ్నల అంశాన్ని పరిష్కరించకుండా ఆగమేఘాల మీద గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు గ్రూప్-1 పరీక్ష ప్రిలిమ్స్‌లో అన్ని ప్రశ్నలూ తప్పులతడకలేని, 150 ప్రశ్నలకు 20 ప్రశ్నలు తప్పుగా వచ్చాయని గుర్తుచేశారు. ఈ కేసులన్నీ పరిష్కరించిన తర్వాతే మెయిన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని కెటిఆర్ కు కూడా అభ్యర్థులు వివరించారు. దీనిపై కెటిఆర్ సానుకూలంగా స్పందిస్తూ, దీనిపై న్యాయ సలహా తీసుకుంటామని హామీ ఇచ్చారు.. అభ్యర్థులకు అన్నివిధాల అండగా ఉంటామని కెటిఆర్ హామీ ఇచ్చారు. కాగా, గ్రూప్ 1 మెయిన్స్ రీషెడ్యూల్ చేయాలని అభ్యర్థులు గత కొద్ది రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం సాయంత్రం వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగారు. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షపై దాదాపు 33 కేసులు వచ్చాయని.. వాటన్నింటినీ పరిష్కరించిన తర్వాతే మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులంతా ఒక్కసారిగా దూసుకురావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. సమాచారం అందుకున్న పోలీసులు అభ్యర్థులను అరెస్ట్ చేసి వివిధ స్టేషన్లకు తరలించారు. అయితే, ఈ వివాదం కొనసాగుతుండగానే ఈ నెల 21 నుంచి షెడ్యూల్ ప్రకారం మెయిన్స్ నిర్వహణకు సన్నద్ధమవుతోంది. ఈ నెల 14న టీజీపీఎస్సీ హాల్ టికెట్లను విడుదల చేసింది. ఈ క్రమంలోనే గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.

## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ .. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

## ఎపిలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం

అమరావతి:

రాష్ట్రంలో పెట్టుబడులకు కొత్త పాలసీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానం పలికారు, బెస్ట్ పారిశ్రామిక పాలసీలతో ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు సిద్ధంగా ఉందంటూ ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. ఏపీలో కార్యకలాపాలకు పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ స్వాగతం అంటూ ముఖ్యమంత్రి స్వాగతం పలికారు. సమర్థులైన యువత, స్నేహ పూర్వక ప్రభుత్వం, మౌలిక సదుపాయాలతో పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగుతుంది?మా రాష్ట్రం వృద్ధి చెందుతుంది అంటూ పారిశ్రామికవేత్తలకు సీఎం ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి ట్విట్టర్ పోస్ట్‌లో.. ‘పెట్టుబడులు పెట్టేందుకు నేను పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతున్నా. ఏపీలో వ్యాపార అనుకూల ప్రభుత్వం, ప్రతిభావంతులైన యువత, ఉత్తమ మౌలిక సదుపాయాలు పెట్టుబడులకు అనుకూలం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలతో చర్చించి కొత్త పాలసీలు తెచ్చింది. కొత్త పాలసీలు వేగవంతమైన వ్యాపార నిర్వహణకు దోహదం చేస్తాయి. మేము దేశంలో అత్యుత్తమ వ్యాపార వాతారణ వ్యవస్థను నిర్మిస్తున్నాము. రాష్ట్రంలో మీ వ్యాపారానికి ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని నేను వ్యక్తిగతంగా మీకు హామీ ఇస్తున్నాను. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ లేదు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడానికి కూడా ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ రాదు!. రాష్ట్రంలో పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగుతుంది?.రాష్ట్ర సామర్థ్యం పెరుగుతుంది ఆంధ్రప్రదేశ్‌లో మీ పెట్టుబడుల కోసం మేం ఎదురుచూస్తున్నాం.‘ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పౌరసత్వ చట్టం సెక్షన్‌ఏ రాజ్యాంగబద్ధమే

**మొదటిపేజీ తరువాయి**

అయితే, న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్దివాలా మాత్రమే రాజ్యాంగ విరుద్ధమంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. విదేశీయులను భారత పౌరులుగా గుర్తించినా.. పదేళ్ల వరకు ఓటేసే హక్కు ఉండదన్నారు. బంగ్లాదేశ్ నుంచి శరణార్థుల రాక అసోం జనాభా సమతౌల్యతను తీవ్రంగా ప్రభావితం చేసిదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ రాష్ట్రంలోని అసలైన నివాసితుల రాజకీయ, సాంస్కృతిక హక్కులను ఉల్లంఘించిందని పిటిషన్లు ఆరోపించారు. విచారణ సందర్భంగా సీజేఐ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అసోం అకార్డ్ రాజకీయ పరిష్కారమని.. సెక్షన్-6ఎ అనేది చట్టబద్ధమైన మార్గమని పేర్కొన్నారు. నిబంధనలు రూపొందించేందుకు మెజార్టీతో కూడిన పార్లమెంట్‌కు ఆ శక్తి ఉందన్నారు. మానవీయ ఆందోళనలను పరిష్కరించడంతోపాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత సెక్షన్‌కు ఉందని.. ఇందులో కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదేనన్నారు. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసిందని. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని చెబుతోందని.. ఈ సెక్షన్ అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదని.. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదని సీజేఐ వ్యాఖ్యానించారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్6ఎ మేరకు 1966 జనవరి నుంచి 1971 మార్చి 25లోపు అసోంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ రూల్‌ని 1985లో అసోం అకార్డ్ తర్వాత తీసుకువచ్చారు. అసోంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించినవారితో కేంద్రప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ఇది. దీని చట్టబద్ధతపై అసోంలోని కొన్ని స్థానిక గ్రూపులు సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి.

# కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది




**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్ కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు. ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 32 జిల్లాల్లో పార్టీ ఆఫీసులు ఉన్నాయి. ప్రతి జిల్లాలో బీఆర్ఎస్వీ సమావేశాలు జరగాలి. మండలం, నియోజకవర్గం స్థాయిలో కమిటీలు వేసుకుందాం. సమర్థవంతమైన విద్యార్థి నాయకులు ఉన్నారు. వారిని జిల్లాలకు పంపుదాం. మండల కమిటీ, కాలేజీ కమిటీలను భర్తీ చేసి కొత్త నాయకత్వాన్ని ఎంకరేజ్ చేసుకుందాం. ఎక్కడికక్కడ సోషల్ మీడియాలో క్రియాశీలక పాత్ర పోషించాలి. కేసులకు భయపడొద్దు.. లీగల్ సెల్‌ను బలోపేతం చేస్తున్నాం. విద్యార్థి నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్వీ లేని కాలేజీ ఉండొద్దు. విద్యార్థి నాయకులకు రాజకీయంగా అవకాశాలు ఇస్తాం. మున్సిపల్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు ఇతర పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

## దక్షిణ కొరియా శత్రుదేశమే

అయితే ఈ రాజ్యాంగ సవరణలకు సంబంధించిన మరిన్ని విషయాలు వెల్లడికావాల్సి ఉంది. ఇటీవల ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. మే చివరివారం నుంచి దక్షిణ కొరియా గగనతలంపైకి వేల సంఖ్యలో చెత్త బెలూన్లు పంపుతుంది. ఈక్రమంలోనే దక్షిణ కొరియాతో తమకున్న సరిహద్దును పూర్తిగా మూసివేస్తున్నట్లు కిమ్ సర్కారు నిర్ణయించింది. అందులోభాగంగా ఇరుదేశాలను కలిపే రోడ్లు, రైల్వే మార్గాలను ఉత్తర కొరియా బాంబులతో పేల్చివేసింది. అయితే.. ఈ రోడ్లు, రైల్వే మార్గాల తొలగింపును సైన్యం దశలవారీగా పూర్తి చేస్తుందని వెల్లడిరచింది. మరోవైపు ఉత్తరకొరియా సరిహద్దుల వెంబడి తన సైన్యాన్ని పటిష్టం చేస్తుంది.

## రైల్ రిజర్వేషన్ కాల వ్యవధిలో మార్పులు

కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ.. అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధన వర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్ , గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పూ లేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టికెట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా.. ఇందులోనూ ఎలాంటి మార్పూ లేదు. ఇదిలా ఉంటే, గతంలోనూ రైల్వే ముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే.. తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ షేరు విలువ 2 శాతం మేర క్షీణించి రూ.873 వద్ద ట్రేడవుతోంది. గడువు కుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సీటీసీకి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

## రూ. 1200 కోట్ల కుంభకోణంపై దర్యాప్తు

ఈ విషయాన్ని సీబీఐ తాజాగా వెల్లడిరచింది. జల్‌గావ్ జిల్లాలోని భైచంద్ హీరాచంద్ రైసోనీ క్రెడిట్ సొసైటీ ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో అనేకమందిని మోసం చేసింది. రూ. 1200 కోట్లకు పైగా కుంభకోణానికి పాల్పడిరది. ఈ కుంభకోణం 2015లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసు 2020లో సీబీఐకి బదిలీ అయింది. ఈ వ్యవహారానికి సంబంధించిన కేసులను దర్యాప్తు చేసిన సిట్‌కు ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టకే నేతృత్వం వహించారు. ఈ క్రమంలోనే ఆమె దర్యాప్తులో ఎన్నో అవకతవకలకు పాల్పడినట్లు సీబీఐ పేర్కొంది. ఒకే రోజు ఒక్క నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం.. కేసు కోసం హాజరుకాకుండానే ఫిర్యాదుదారుల సంతకాలను ఫోర్జరీ చేయడంలో అధికారిణి ప్రమేయం ఉన్నట్లు సీబీఐ విచారణలో తేలింది. దీంతో ఆమె నేరపూరిత కుట్రకు పాల్పడినట్లుగా దర్యాప్తు సంస్థ ఫిర్యాదులో ప్రస్తావించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సీబీఐ కేసు నమోదు చేసింది. 2020లో ఈ వ్యవహారానికి సంబంధించి కంపెనీ డైరెక్టర్లపై సీబీఐ కేసు నమోదు చేసింది. మరుసటి ఏడాది ప్రధాన నిందితుడు జితేంద్ర కందారేను పుణె పోలీసులు అరెస్టు చేశారు. అతడిపై విచారణ కొనసాగుతోంది.

# అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం




**మొదటిపేజీ తరువాయి**

గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ , ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. సీఎంతోపాటు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగియడంతో పంచ్‌కులాలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే విస్తృత సమావేశం జరిగింది. దీనికి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారు. జమిలి ఎన్నికలు, జనగణన, ఉమ్మడి పౌర స్మృతి తదితర కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నాయి. బీజేపీకి, ఎన్డీయే పార్టీలకూ మధ్య సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయవచ్చని, ఇదే సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ 48, కాంగ్రెస్ 37 సీట్లలో గెలుపొందాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేసింది. 90 స్థానాల్లో 67.9 శాతం పోలింగ్ నమోదైంది. గెలుపొందిన సీనియర్ నేతల్లో నయాబ్ సింగ్ సైనీతో పాటు, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా, ఃఏఖ నేత అనిల్ విజ్ (అంబలా కాంట్), శ్రుతి చౌదరి (తోషమ్), ఎఔఒఆ అర్జున్ చౌతాలా తదితరులు ఉన్నారు.

## పటిష్ట ప్రణాళికలతో

# ముందుకు సాగాలి !

సంపాదకీయం

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేరుస్తామని అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు తగ్గట్లుగా అడుగులు వేయాలి. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న ఆకాంక్షలు త్వరగా నెరవేర్చాలి. ఇదే సందర్భంలో ఇక ఉచిత పథకాలను దరిచేరకుండా పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవాలి. రైతుబంధు, రైతు రుణ మాఫీలు,రూపాయికి కిలోబియ్యం, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు చెక్ పెట్టాలి. పంటలను పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధరలకు కొనడమే రైతులను ఆదుకోవడం అవుతుంది. వారికి సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం, పంట రుణాలను అందించడం,నీట వసతి కల్పించడం ప్రధాన ఎజెండా కావాలి. ఇవన్నీ కల్పించి పండిరచిన పంటలను సకాలంలో కొనుగోలు చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. ప్రకృతి వైపరీత్యాల్లో ఆదుకునేలా ఉండాలి. చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలి. ఇలా చేస్తే వ్యవసాయంతో పాటు, అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఇవి చేయకుండా నేల విడిచి సాము చేయడం సరికాదు. అలాగే విద్యావైద్య రంగాలను కూడా గ్రామస్థాయిలో పటిష్టం చేయాలి. సాగు,తాగునీటి వనరులతో పాటు, పంటలు పండే భూములకు ఇక్కడ కొదువలేదు. పనిచేయడానికి జనం ఉన్నారు. వీటి ఎలా ఉపయోగించాలన్నది నేతల సమర్థత మీాద ఆధారపడి ఉంది. పథకాలు, పందేరాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్లడం అసాధ్యం అని గుర్తించాలి. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వంలా అభూతకల్పనలు,భ్రమలు కల్పించడం మానుకోవాలి.అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయి. పంచాయితీలను పటిష్టం చేసి వాటి ద్వారానే గ్రామాల పురోభివృద్ధికి పాటుపడాలి. రాజ్యాంగం ఇచ్చి అధికారాలను పంచాయితీలకు దఖలు పర్చాలి. తెలంగాణ ప్రజల బతుకులు మారాలన్న ఏకైక లక్ష్యంతో పోరాటం చేసి సాకారం చేసుకున్న ప్రత్యేక తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తి అయ్యాయి. నిజానికి ఇలాంటి చిన్న రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నా ప్రజల ఆకాంక్షలు తీరలేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పదేళ్లు కల్వంకుంట్ల కుటుంబం రాజభోగాలు అనుభవించింది. గడీల పాలన అందించింది. దీనిని నిందిస్తూ కాలయాపన చేయకుండా రేవంత్ సర్కార్ ముందుకు సాగాలి. అలాగే ఈ పదేళ్లలో తెలంగాణలో ఎవరి బతుకులు మారాయన్నది గమనిస్తే.. రాజకీయ పార్టీల్లో కొందరి బతుకులు మారాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతో ప్రజల బతుకులు అలాగే ఉన్నాయి. ఈ క్రమంలో పదేళ్ల పాలనపైనా, ప్రజల జీవన చిత్రంపైనా చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. రేవంత్ ప్రభుత్వం గత విధ్వంసాలను గుర్తించి ముందుకు సాగాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చర్చించాలి. మూసపద్దతిలో కాకుండా నిర్మాణాత్మక వైఖరితో ముందుకు సాగితే సింగపూర్, మలేషియా లాంటి చిన్నచిన్న దేశాలను అధిమించవచ్చు. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న నినాదంలో ఏవీ సాకారం కాలేదు. గత ప్రభుత్వ తప్పిదాలను సమీాక్షిం చుకుని ప్రజలు కోరుకుంటున్న విధంగా పాలన సాగించాలే కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయాలి. లేకుంటే..రాజకీయాల్లో ప్రజలు తమదైన రీతిలో బుద్ధి చెబుతారని గుర్తించాలి. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటు లోనూ.. పథకాలను అమలు చేయడంలోనూ.. అంతకు మించిన స్వార్థ ప్రణాళికతో కెసిఆర్ తొమ్మిదిన్నరేళ్లు పాలించారు. అందుకే ఆయన రాజకీయ జీవితం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా అప్రతిహతంగా కొనసాగింది. కానీ ప్రజలనే వారు ఎల్లవేళలా డేగకళ్లు పెట్టుకుని చూస్తుంటారని గమనించలేదు. ఇవాళ తెలంగాణ అమరవీరుల కోసం కన్నీరు కారుస్తానంటే ప్రజలు నమ్మరు. తవ్వినకొద్దీ అవినీతి పుట్టలు బయటపడుతున్నాయి. ఒక్కో పథకం తవ్వేకొద్దీ అవినీతే తప్ప ప్రజలకు మేలు చేసిన ఆనవాళ్లు కానరావడం లేదు. కాళేశ్వరంతో పాటు అనేక ప్రాజెక్టులను కట్టినట్లు చెప్పి అవినీతిని పారించారు. చెరువులను పునరుద్ధరించి గొలుసుకట్టు చెరువులకు ప్రాణం పోసామని డొల్ల మాటలు ప్రచారం చేశారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేసామని బుకాయించారు. హరితహారంతో పచ్చదనాన్ని పెంచామని చెప్పి పచ్చి అబద్ధాలు చెప్పారు. అన్ని పథకాల్లో అవినీతి దాగివుందన్న సత్యం బయటకు రావడంతో ప్రజలతో పాటు ప్రపంచం కూడా విస్తుపోయింది.ప్రజలకు ఆదర్శ నేతగా నిలవాల్సిన కెసిఆర్ కేవలం తన కుటుంబం, తన బంధువుల కోసం స్వార్థ రాజకీయాలు చేసారని చెప్పడంలో సందేహం లేదు. ఓ రకంగా చెప్పాలంటే పదేళ్ల కెసిఆర్ పాలన అంతా గోబెల్స్ ప్రచారంతో సాగింది. ఇప్పుడు అధికారం కోల్పోవడంతో అదే పనిలో బిఆర్ఎస్ నేతలు ఉన్నారు. నిత్యం ఏదో ఒక ఆరోపణతో తమ గత పాపాలను బయటకు రాకుండా చూస్తున్నారు.తెలంగాణలో కెసిఆర్‌ను మించిన విజినరీ నేత లేడని అప్పుడూ, ఇప్పుడూ భ్రమింప చేస్తున్నారు. కరి మింగిన వెలగ పండులా ఆయన విజినరీ అంతా లోపాలపుట్ట అని తేలింది. అనేక ఆశలు,ఆశయాలతో, అమరుల త్యాగాల తో పురుడుపోసుకున్న తెలంగాణను అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నా, స్వార్థమనే పథకంలో కొట్టుకుపోయాయి. ఈ క్రమంలో పదినెలల రేవంత్ ప్రభుత్వం ఆర్భాటాలకు, అనవసర ఖర్చుల కు, ఉచిత పథకాల జోలికి పోకుండా క్షేత్రస్థాయిలో సమస్యలపై దృష్టి సారించాలి. తెలంగాణ అభివృద్ధిని మళ్లీ పట్టాలకు ఎక్కించాలి. తాము ఇచ్చిన గ్యారెంటీల పేరుతో కాలక్షేపం చేయకుండా గ్రామస్థాయిలో సమస్యలను ఆకళింపు చేసుకోవాలి. గ్రామాలను బలోపేతం చేసి అభివృద్ధి చేయాలి. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చామన్న ఘనత సాధించాలి. ఉద్యోగాల కల్పన, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచడం, వ్యవసాయాన్ని బలోపతేం చేయడం వంటి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగించాలి.

# దేశం గర్వించదగ్గ గిరిజన వీరుడు

### కుమ్రం భీం 84వ వర్ధంతి

హైదరాబాద్ : దేశం గర్వించదగ్గ గిరిజన తిరుగుబాటు వీరుడు, గోండు బెబ్బులి కుమ్రం భీం 84వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆదివాసీ యోధుడు, అరణ్య సూర్యుడు, పోరాటాల పోతుగడ్డ మీద పుట్టిన అడవి తల్లి ముద్దుబిడ్డ అని చెప్పారు. ఉద్యమ బాటలో, ఉజ్వల ప్రగతి దారిలో జల్.. జంగల్.. జమీన్ నినాదమే స్ఫూర్తిగా కొమురం భీం ఆశయాల అడుగు జాడల్లో పయనించామని తెలిపారు. కొండల్లో కోనల్లో వున్న ప్రతి గూడేనికి, తండాకు స్వచ్ఛమైన మంచినీళ్ల సరఫరాతో విష జ్వరాల చావుల నుంచి విముక్తి కల్పించామని వెల్లడిరచారు. 4 లక్షల ఎకరాలకుపైగా పోడు భూములపై హక్కులు కల్పిస్తూ.. అడవి బిడ్డలకు పట్టాభిషేకం చేశామని గుర్తుచేశారు. మావనాటే మావరాజ్.. 'మా గూడెంలో మా తండాలో మా రాజ్యం' ఆకాంక్ష స్వరాష్ట్రంలో నెరవేరిందని చెప్పారు. 2,471 గిరిజన పంచాయతీల్లో స్వయం పాలనా జెండా ఎగిరిందని అన్నారు. అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం సముచిత వాటా దక్కేలా గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుతూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వెల్లడిరచారు. 188 గురుకుల పాఠశాలలు, 125 గురుకుల ఇంటర్ కాలేజీలు, 22 గురుకుల డిగ్రీ కళాశాలలతో అడవి బిడ్డల విద్యా వికాసానికి నిబద్ధతతో కృషి చేశామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ తో విదేశీ చదువుల కలలు సాకారం, గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన సీఎంఎస్టీఈఐ స్కీం, ఆ మహనీయుని పేరుతో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున నిర్మించిన కుమరం భీం ఆదివాసీ భవన్, సేవాలాల్ బంజారా భవన్లు గిరిజన అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయని తెలిపారు. గిరిజన సంస్కృతికి గొప్ప గౌరవమైన సమ్మక్క సారక్క జాతర, నాగోబా, జంగుబాయి, చెంచుల బౌలాపూర్, ఎరుకల నాంచారమ్మ, గాంధారి మైసమ్మ, కొలాం పండుగలకు భారీగా నిధులు విడుదల చేశామని, అధికారికంగా నిర్వహించామని వెల్లడించారు.




అస్తిత్వ ఉద్యమాలకు, ఆత్మగౌరవ పోరాటాలకు నిత్య ప్రేరణ అందించే రణధీరుడు కుమ్రం భీంకు ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు.

# థామస్ ఎడిసన్.. ఆవిష్కరణల వెనక తల్లి పాత్ర

**అక్టోబర్ 18..**
**థామస్ అల్వా ఎడిసన్ వర్ధంతి**
**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

నూతన ప్రఖ్యాత శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ జీవితంలో ఎన్నో ఆవిష్కరణలు గావించాడు. ఆయన అసమాన కృషి వెనక కన్న తల్లి పాత్ర గురించి తెలిస్తే ఆశ్చర్యం కలుగ మానదు. ఎడిసన్ బాల్యంలో ఆయన తల్లి నిజాన్ని దాచి, ముద్దుల కుమారునికి ఇచ్చిన స్ఫూర్తి ఆయనకు తెలియ కుండానే ప్రపంచంలో ఒక గొప్ప శాస్త్ర వేత్తను చేయడానికి ఉపకరిం చింది. ఎడిసన్ పాఠశాల నుండి ఒక రోజు ఇంటికి వచ్చి, తనకు స్కూల్లో ఇచ్చిన ఒక లెటర్ ను తల్లికి ఇచ్చి... దానిని స్కూలు లో తనకు ఇచ్చారని, తల్లికి ఇమ్మన్నారని చెప్పి, దానిలో ఏముందో చదవి వినిపించమన్నాడు. తల్లి ఆ లెటర్‌ను తెరిచి, చదువుతూ కళ్ళ నీళ్ళ పర్యంతమయింది. తన కుమారుడిని అక్కున చేర్చుకొని ఏడ్చింది. విషయం అర్థం కాని థామస్.. లెటర్ లో ఏముందని అడిగాడు. ఆమె ఆ లెటర్‌ను పట్టుకుని బిగ్గరగా చదువుతూ... "మీ కుమారుడు ఒక జీనియస్, అద్భుతమైన తెలివి తేటలు కలిగిన వాడు , అయితే మేము ఇటువంటి కుర్రాడికి మా స్కూలులో చదువు చెప్పలేము, ఇక్కడ థామస్‌కు చదువు చెప్పడానికి సరైన ఉపాధ్యాయులు లేక పోవడమే దానికి కారణం. అందుకే థామస్‌కు మీరు ఇంట్లోనే చదువు చెప్పండి" అని రాశారు అంటూ ఆమె చదివి చెప్పింది. నాటి నుండి థామస్ ఇంట్లోనే తన తల్లి వద్ద చదువుకోగా... తల్లి థామస్ చదువుపై అపార శ్రద్ధ పెట్టి ఒక గొప్ప మేధావిగా తీర్చిదిద్దింది. అలా తల్లి ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో స్వయం కృషితో థామస్ ఎడిసన్ ప్రపంచంలోనే గొప్ప ఆవిష్కర్తగా రూపు దిద్దు కున్నాడు. మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప శాస్త్రవేత్తగా చరిత్రలో మిగిలాడు. థామస్ ఎడిసన్ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేక రైళ్ళలో న్యూస్ పేపర్లు, స్వీట్లు అమ్మేవాడు. అతి చిన్న వయస్సు లోనే టెలిగ్రాఫ్ నమూనా యంత్రాన్ని తయారు చేశాడు. 1861 లో ఎడిసన్ "గ్రాంట్ ట్రంక్ హెరాల్డ్" అనే సాధారణ న్యూస్ పేపర్ నడిపాడు. 1862 లో ఎడిసన్ ఒక స్టేషను మాస్టర్ బిడ్డను ప్రమాదం నుంచి రక్షించి ప్రతిఫలంగా ఆయన వద్ద నుంచి టెలీగ్రఫీని నేర్చు కున్నాడు...తన టెలిగ్రాఫ్ పరికరాన్ని పరిస్థి తుల కారణంగా విధిలేక అమ్ము కున్నాడు. 1878 లో ఎలక్ట్రిక్ బల్బ్ ను 1877 లో ఫోనోగ్రాఫ్ ను, 1887–1889 మధ్య లో టైప్ రైటర్ , ఎలక్ట్రిక్ పెన్ , గ్రామ ఫోన్ , మోషన్ పిక్చర్ కెమేరా , తదితర ఎన్నింటినో ఆయన ఆవిష్కరించాడు. అక్టోబరు 18 1931న మరణించాడు.

థామస్ పేరు ప్రతిష్టలు గడుస్తున్న సమయంలోనే ఆయన తల్లి మరణించింది. ఒకరోజు థామస్ తన ఇంట్లోని పాత వస్తువులు తొలగించే పనిలో .. బీరువాలో ఒక లెటర్ కనిపించింది. అది తాను పాఠశాలలో చదువు కుంటున్న రోజుల్లో ఉపాధ్యాయులు తనకు ఇచ్చిన లెటర్ గా గుర్తించాడు. ఆ లెటర్ చదివిన థామస్ ఒక్కసారిగా షాక్ కు గురైనాడు. ఇంతకీ ఆ లెటర్ లో ఏముం దంటే 'మీ కుమారుడు థామస్ మానసికంగా చాలా బలహీను డు. ఇలాంటి కుర్రాడికి మా స్కూలులో చదువు చెప్పలేం. దయచేసి మీ అబ్బాయికి మీ ఇంట్లోనే చదువు నేర్పండి' అని వుంది. ఈ లెటర్ చదవగానే థామస్ కన్నీళ్లు ఆపుకోలేక పోయాడు. అప్పుడు థామస్‌కు.. తన తల్లి పడిన ఆవేదన, తనను మేధావి గా తీర్చిదిద్దడానికి ఆమె చేసిన కృషి, పడిన కష్టం గురించి స్పష్ట మైంది. తన తల్లి గనుక ఆ లెటర్‌లో ఉన్నది ఉన్నట్లు చదివి ఉంటే... తన బలహీనత తెలిసి పోయి, తాను ఇన్ని ఆవిష్కర ణలు చేసే అవకాశమే ఉండేది కాదని అనుకుంటూ ఉద్వేగ భరితంగా, ఎడిసన్ తన డైరీలో వెంటనే... '' థామస్ ఎడిసన్ ఒక మానసిక వికలాంగుడైన అబ్బాయి.



అతడిని మాతృ మూర్తి ఈ శతాబ్దానికే మేధావిగా మార్చింది'' అని రాసుకున్నాడు.

# రామగుండంకు మహర్దశ

**అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి మోక్షం**

కరీంనగర్: రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. త్వరలోనే రుడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్కాన్ సింగ్ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం రుడా ఏర్పాటుకు అంగీకరించినట్లు తెలిసింది. అధికారికంగా రుడా ఏర్పాటు ఉత్తర్వులు వెలువడితే రామగుండంకు మహర్దశ రానుంది. ఎన్నికల హామీని నెరవేర్చబోతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ను పారిశ్రామిక ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.

# సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా

### కేంద్రానికి సిఫార్సు చేసిన సిజెఐ డివై చంద్రచూడ్

**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢల్లీి హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోద ముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢల్లీిలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢల్లీి హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్‌కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండిరగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. ఢల్లీి హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢల్లీి హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢల్లీి జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్‌గా, ఢల్లీి ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9 న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.

# చిన్న తిరుపతిలో అశ్వయుజ బ్రహ్మోత్సవాలు

### మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి

ప్రముఖ పుణ్య క్షేత్రం ద్వారకా తిరుమల చిన తిరుపతిలో ఆశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 5వ రోజు గురువారం చిన వెంకన్న మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉదయం సింహ వాహనంపై స్వామివారి ఊరేగింపు జరగనుంది. అలాగే రాత్రి 8 గంటలకు స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం జరగనుంది. అనంతరం వెండి గరుడవాహనంపై స్వామివారి గ్రామోత్సవం జరుగుతుంది. కాగా ద్వారకా తిరుమలలో ఏడాదిలో రెండు సార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఒకసారి వైశాఖమాసంలో, మరోసారి అశ్వయుజ మాసంలో స్వామి వారికి వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుపుతారు. ఈ బ్రహ్మోత్సవాలను ఎనిమిది రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. 18న (శుక్రవారం) ద్వారకా తిరుమల లోని మాఢ వీధుల్లో స్వామివారి రథోత్సవం నిర్వహిస్తారు. అశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు జరిగే 8 రోజుల పాటు వివిధ వాహనాలపై స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ ఎనిమిది రోజులపాటు ద్వారకా తిరుమలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి.. చిన వెంకన్నను దర్శించుకుంటారు. కాగా బ్రహ్మోత్సవాల సందర్భంగా.. నిత్యార్జిత కళ్యాణాలు, సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు. ఉత్సవాల కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ప్రధాన ఆలయంతో పాటు.. నాలుగు రాజ గోపురాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం శ్రీహరి కళాతోరణంలో భక్తుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భద్రత పరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్నిరకాల చర్యలు చేపట్టారు. వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటున్నారు. 18వ తేదీ రాత్రి ఏడు గంటలకు స్వామివారికి రథోత్సవం నిర్వహిస్తారు. శనివారం (19వ తేదీ) ఉదయం ఏడు గంటలకు చక్రస్నానం, రాత్రి ఏడు గంటలకు శ్రీవారి ధ్వజావరోహణ కార్యక్రమాలు జరుగుతాయి.



# సమాజానికి గ్రంథాలయాలు ఎంతో ధైర్యాన్ని అందిస్తాయి

- జిల్లాలోని ప్రతిమండలంలో గ్రంథాలయాలను పండుగ వాతావరణంలో ప్రారంభిస్తాం
- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :**
సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి తో పాటు ధైర్య సాహసాలకు గ్రంధాలయాలు ఎంతో తోడ్పడతాయని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కృష్ణారావు అన్నారు గురువారం వనపర్తి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన లంకల గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఫంక్షన్ హాల్లో నిర్వహించగా మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను గ్రాడ్యూట్ పూర్తి చేయడానికి హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లోని స్టేట్ లైబ్రరీ ప్రధాన కారణమని, తాను అందులో చదువుకొని డిగ్రీ పాస్ అయినట్లు జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థులకు నాణ్యత, విలువలతో కూడిన విద్యాభ్యాసం లేనందున విద్యార్థులు చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని, విద్యార్థులు పెడదారి పట్టకుండా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు బాగా ఆడాలని సూచించారు. విద్యతో పాటు ఆటలు ఆడటం వల్ల నైపుణ్యం, ధైర్య సాహసాలు వస్తాయని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయాలను పండగ వాతావరణంలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన నిధులు తాను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్ల పత్రికలు ఉండాలని వాటితో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాల్లో ఉంచాలని సూచించారు. గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని వాటికి ప్రతి నెల వడ్డీ చెల్లించేందుకు రూ. 5 వేల కోట్లు అవసరం అవు తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేన ప్పటికిని ఇచ్చిన హామీలను నెరవర్చుకుంటూ వెళుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ చదువుల పర్తి గా పేరుగాంచిన వనపర్తి జిల్లాలో విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి గ్రంథాలయాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రంథాలయంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గంధాలయాన్ని బాగా అభివృద్ధి చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత కొత్తగా ఎంపికైన గ్రంధాలయ చైర్మన్ పై ఉందని తెలిపారు. గ్రంధాలయంతో పాటు వనపర్తి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రిని కోరారు. జిల్లాకు ట్యాంక్ బండ్ గా ఉన్న నల్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచేందుకు సహకరించాలని జిల్లా ప్రజలు సాయంత్రం పూట ఆహ్లాదం కొరకు ఒక బోట్ మంజూరు చేయమని మంత్రిని కోరగా వెంటనే మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లంకల గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ మనిషి మనో విజ్ఞానానికి గ్రంథాలయం ఎంతోఉపయోగపడుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో గ్రంథాలయాల అభివృద్ధికి సురవరం ప్రతాపరెడ్డి కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులు పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడు రియాజ్ లంకల గోవర్ధన్ సాగర్ చేత వనపర్తి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా మత్స్య శాఖ ద్వారా నల్ల చెరువులో చేప పిల్లల విడుదల గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్ల చెరువులో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జుపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి 70 వేల చేప పిల్లలను వదిలారు. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు బాగా ఉన్నాయని, వర్షాలు బాగా కురువడంతో నీటి లభ్యత సైతం పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేపల పెంపకం పెంచి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందని తెలిపారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయాల అధ్యక్షుడు రియాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, గ్రంథాలయ కార్యదర్శి మనోజ్ కుమార్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం.: 022-68194000/022-66211000.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ పంపిన నోటీస్ తేది & రావలసిన బకాయి మొత్తం | అసలైన స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | సాలపు విశ్వేశ్వర రావు, సాలపు సత్తిమ్మ & తమ్మిన చిరంజీవి/ NLAP0027001394/ విశాఖపట్నం | ఆంధ్రప్రదేశ్-పిన్: 531114, విశాఖపట్నం, దొండపూడి పోస్ట్, వినాయక గుడి దగ్గర, రావికమతం, కొట్టంపేట గ్రామం వద్ద గల సర్వే నెం. 311-2లో డోర్ నెం. 5-64తో గల యావదాస్తి | 23-12-2022 & రూ. 7,27,148/- | 16-10-2024 |

తేది: 18 అక్టోబర్, 2024 / ప్రదేశము: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# తిరిగా వైకాపాలోకి టిడిపి నేత

**కాకినాడ,అక్టోబర్17(నినాదం న్యూస్):**
ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సిపి పార్టీ ఘోరంగా ఓడిపోయి,. ఆ పార్టీ కేవలం 11 సీట్లకే పరిమితమైంది. దీంతో ఆ పార్టీలో నేతలు అధికారంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీలోకి చేరుతున్నారు. అయితే అందుకు భిన్నంగా కాకినాడ జిల్లా టిడిపి కీలక నేతగా ఉన్న ముదునూరి మురళీకృష్ణంరాజు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి.. గురువారం వైఎస్సార్‌సిపి పార్టీలో చేరి అందరికీ షాకిచ్చారు. టిడిపి నేతల విమర్శల వల్లే ఆయన వైఎస్సార్‌సిపిలోకి చేరినట్లు తెలుస్తోంది. వైఎస్సార్‌సిపి పార్టీలోకి చేరిన మురళీకృష్ణంరాజుకి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం పనిచేస్తానని మురళీకృష్ణంరాజు చెప్పారు. ÷రీగా, ముదు నూరి మురళీకష్ణంరాజు 2023 ఏప్రిల్‌లో వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరారు. ఆయన్ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా, అమలాపురం నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడిగా నియమిచంచారు. అయితే ఆయన పార్టీలో చేరినప్పటి నుంచి ప్రత్తిపాడులో విభేదాలు మొదలయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల్లోనూ మురళీకృష్ణంరాజు ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థి పరుపుల సత్యప్రభ కోసం పనిచేయకుండా.. వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే, ఎంపీల కోసం పనిచేశారని టిడిపి కేడర్ విమర్శించింది. అలాగే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, ఆయన్ను నియమించిన పదవుల నుంచి తొలగించాలని టిడిపి కేడర్ అధిష్టానంపై ఒత్తిడి తెస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే తాజాగా ఆయన ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సిపి పార్టీలో చేరినట్లు చెబుతున్నారు.

## తెలుగుదేశం పార్టీ
# కార్యాలయంపై దాడి

- మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు సజ్జల
- పోలీసుల తీరుపై పొన్నవోలు ఆగ్రహం



**గుంటూరు,అక్టోబర్17(నినాదం న్యూస్):** వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన గురువారం విచారణకు హాజరయ్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాధికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వేలు చూపించి మరీ పోలీసులను బెదిరించారు. అయితే, విచారణ సమయంలో న్యాయవాదులను పోలీసులు అనుమతించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని, ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్‌స్టేషన్ లోకి వెళ్లారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ, గ్రావిరీణ సీఐ శ్రీనివాసరావు విచారిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డికి న్యాయస్థానం ఈనెల 24 వరకు మధ్యంతర ఉత్తర్వులు ఇస్తే 10న లుక్‌ఔట్ నోటీసులు ఎలా ఇస్తారని న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. దాడి జరిగిన రోజు సజ్జల మంగళగిరికి 500 కి.మీ.రీ దూరంలో ఉన్నట్టు కోర్టుకు ఆధారాలు కూడా సమర్పించామన్నారు. పోలీసులకు విచారించే అధికారం ఉన్నట్టు.. నిందితులకూ హక్కులు ఉన్నాయన్నారు. తెదేపా కార్యాలయంపై దాడి కేసును రకరకాలుగా తిప్పుతున్నారని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. వైకాపా అధికారంలో ఉండగా 2021 అక్టోబర్ 19న ఆ పార్టీకి చెందిన మూకలు తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైకాపా నేతలను పోలీసులు విచారించారు. ఈ కేసులో సజ్జల ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయన విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయం పై దాడి కేసులో వైకాపా నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురామ్‌లను ఇప్పటికే పలు దఫాలుగా పీఎస్‌కు పిలిపించి విచారించారు. కేసు కొలిక్కి వస్తున్న నేపథ్యంలో దాడి ఘటనలో ప్రమేయం ఉన్న ముఖ్య నాయకులను విచారించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సజ్జలను విచారిస్తున్నారు.

# జమిలి ఎన్నికలు వస్తే సిద్ధంగా ఉండాలి


- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైకాపా సిద్ధం
- ప్రజల్లోకి మనం ధైర్యంతో వెళుతున్నాం.... అధికార టిడిపి ప్రజల్లోకి వెళ్లేందుకు జంకు
- ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చతికిల పడ్డారు
- దొంగకేసులతోనే పోలీసులకు సరిపోతోంది
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన జగన్



**అమరావతి, అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** జమిలి ఎన్నికలు అంటున్నారని, అందువల్ల మనమంతా అందుకు సిద్దంగా ఉండాలని వైకాపా అధినేత వైస్ జగన్ అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన సన్నద్దం కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తగిన సమయం ఉంటుందని, పార్టీని మరింత పటిష్టం చేయడానికి మంచి అవకాశం ఉంటుందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ పేర్కొన్నారు. ప్రతిక్షంగానూ, అధికారంలోనూ, మళ్లీ ఇప్పుడు ప్రతిపక్షంగానూ పార్టీ ఉందన్నారు. అన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో వైఎస్ జగన్ సమావేశం అయ్యారు. ప్రజల్లోకి మనం ధైర్యంగా వెళ్లగలుగుతామని.. టీడీపీ కూటమి కార్యకర్తలు ధైర్యంగా వెళ్లగలుగుతారా అంటూ జగన్ ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు ప్రజల ఇళ్లకు పోయే పరిస్థితులు లేవన్నారు. ప్రతి కుటుంబానికి మంచి చేసే కార్యక్రమాలు మనం చేశామన్నారు. కాని, చంద్రబాబుగారు అబద్దాలకు రెక్కలు కట్టారని విమర్శించారు. ప్రతి ఇంటికీ వైసీపీ నాయకులు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేశారని.. అమలు చేసిన హావిరీలే వైసీపీకి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రిపేర్‌గా ఉండాల్సిన సమయం వచ్చిందన్నారు. 15 ఏళ్లలో పార్టీ ప్రస్థానం ముందుకు సాగిందన్నారు. కాకపోతే మనం ఆర్గనైజ్డ్‌గా యుద్ధంచేస్తున్నామా? లేదా? అన్నది చాలా ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థీకృతంగా ముందుకు సాగితేనే అది మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. అప్పుడే మనం రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ఎఫెక్టివ్‌గా ఉంటామని పేర్కొన్నారు. జమిలి అంటున్నారు.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆర్గనైజ్డ్‌గా ఉంటే మన సన్నద్ధంగా ఉంటామని పార్టీ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రాష్ట్ర స్థాయి నుంచిజిల్లాల వరకూ కమిటీలు ఎలా ఉన్నాయి? అన్నదానిపై పరిశీలన, అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పాత్రలను నిర్వర్తించాలన్నారు. మరో ఆరు నెల్లలో మళ్లీ సమావేశం ఏర్పాటయ్యే నాటికి గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు కావాలని సూచించారు. అనుబంధాల విభాగాలకు గ్రామస్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు కావాలన్నారు. బూత్ కమిటీలు కూడా ఏర్పాటు కావాలని వైఎస్ జగన్ పేర్కొన్నారు. కమిటీలు ఏర్పాటన్నది కాగితాలకే పరిమితం కాకూడదన్నారు. దానివల్ల పార్టీకి ఎలాంటి లాభం ఉండదని.. కమిటీల ఏర్పాటుపై పర్యవేక్షణ, పరిశీలన ఉండాలన్నారు. ఇలాచేయగలిగితే.. దేశంలోకెల్లా నంబర్ ఒన్ పార్టీగా మనం ఎదుగుతామన్నారు. గ్రామస్థాయి నుంచి మనకు కమిటీలు, నాయత్వం లేక కాదన్నారు. కాకపోతే వీటిని నిర్మాణాత్మక వ్యవస్థల్లోకి తీసుకురావాలని.. గ్రామస్థాయిలో కూడా నిర్మాణాత్మకంగా ఉండాలని వైసీపీ నేతలకు సూచించారు. అప్పుడు మనం ఇచ్చిన పిలుపుకు ఉద్ధృతమైన స్పందన వస్తుందన్నారు. వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'మనం ఇంట్లో కూర్చుంటే.. ఏవిరీ జరగదు. మనం చొరవ తీసుకుని అంశాలపై స్పందించాలి. గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గాల స్థాయిలో, జిల్లాల స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలపై స్పందించాలి. అన్యాయాలపై స్పందించాలి, బాధితులకు అండగా నిలవాలి. ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూసి ఉండం. నాలుగు నెలల్లోనే ఈ ప్రభుత్వం వద్దురా అని ప్రజలు చెప్పే పరిస్థితి. నేనెప్పుడూ ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదు. ప్రభుత్వం ఎలా విఫలమైందో నాకన్నా.. నాయకులుగా విరీరే చెప్తారు. ఇప్పటికీ మనం ప్రతి ఇంటికీ సగర్వంగా వెళ్లగలం. ఎన్నికల మేనిఫెస్టోకు అర్థం తీసుకువచ్చిన పార్టీ మనది. బ్జడెట్‌తోపాటే మనం పథకాలు అమలు చేసే తేదీలతో సంక్షేమ క్యాలెండర్ రిలీజ్ చేసేవాళ్లం. ఇంతకుముందెన్నడూ ఇలా జరగలేదు. ఇచ్చిన హావిరీలను నిలబెట్టుకోలేక బ్జడెట్‌ను కూడా ప్రవేశపెట్టలేకపోతున్నారు. ఎన్నికలప్పుడు ప్రచారంలో వారిలా మనం అబద్దాలు చెప్పలేకపోయాం. ప్రతిపక్షంలో కూర్చోవడానికైనా మనం వెనకాడం కాని, అబద్దాలు చెప్పలేం. నేను ఈ మాటలు చెప్తే ఎవ్వరికీ నచ్చకపోవచ్చు: విలువలు, విశ్వసనీయ అనే పదాలకు అర్థం ఉండాలి. అధికారం ఉండొచ్చు.. పోవచ్చు. కాని, మళ్లీ మనం అధికారంలోకి తీసుకు వచ్చేది మన విశ్వసనీయత, విలువలే. అవి లేనప్పుడు రాజకీయాలకు అర్థం లేదు. ప్రజలు మనం చేసిన మంచి పనుల గురించి ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. చెప్పినవన్నీ జగన్ చేశాడని ప్రతి ఇంట్లోనూ చర్చ జరుగుతోంది.' అని జగన్ పేర్కొన్నారు. 'ఆరోగ్య శ్రీ పూర్తిగా నీరుగారిపోయింది, ఆరోగ్య ఆసరా లేదు. ఆస్పత్రులు నిర్వీర్యం అయిపోయాయి. మూడు త్క్రైమాసికాలు వచ్చినా.. విద్యాదీవెన, వసతి దీవెన లేదు. ఇంగ్లిషు విరీడియం లేదు, సీబీఎస్‌ఈ లేదు, టోఫెల్ క్లాసులు లేవు. గోరుముద్ద కూడా పాడ్కైపోయింది. అన్ని రంగాలూ దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయి. ఉచిత ఇన్సూరెన్స్ గాలికి ఎగిరిపోయింది. ఆర్బీకేలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయి. పంటలకు ఎంఎస్‌పీలు రాని పరిస్థితి. ఇంటివద్దకు సేవలు నిలిచిపోయాయి. ఏం కావాలన్నా మళ్లీ జన్మభూమి కమిటీలచుట్టూ తిరగాలి. లక్షన్నర పెన్షన్లు ఇప్పటికే తొలగించారు. లా అండ్ ఆర్డర్ సిట్యువేషన్ ఘోరంగా ఉంది. దిశయాప్‌కూడా ఏమయ్యిందో తెలియదు. దారుణంగా అత్యాచారాలు జరుగుతున్నాయి:పోలీసులు దొంగకేసులకు పరిమితం అయ్యారు. డ్యూటీ మరిచిపోయి మూడు సింహాలకు సెల్యూట్ కాకుండా, రాజకీయనాయకులకు మడుగులొత్తుతున్నారు. ఎక్కడ చూసినా స్కాంలే కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. 'ఇసుక టెండర్లకు రెండు రోజులే గడువు. కనీసం టెండర్లు పిలుస్తున్నారన్న విషయం ఎవ్వరికీ తెలియదు. టెండర్లు వేయడానికి ఎవ్వరూ కూడా పోని పరిస్థితి. ఇసుక రేటు మన హయాంకన్నా డబుల్ రేటు, ట్రిపుల్ రేటు. మన హయాంలో ప్రజలకు రీజనబుల్ రేట్లకు ఇసుక వచ్చేది. ప్రతి ఆదివారం ప్రతి నియోజకవర్గంలో రేట్లు ఇచ్చేవాళ్లం. అక్రమాలకు పాల్పడితే? కేసులు పెట్టేవాళ్లం. అంత పగడ్బందీగా మనం అమలు చేశాం. ఇప్పుడు దీన్ని దోచుకోవడానికి పాలసీని మార్చారు. స్టాక్‌యార్డులు, రీచ్‌లు అధికారంలోకి వచ్చిన కొన్నిరోజులకే ఖాళీచేసేశారు. లిక్కర్ గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు. మన హయాంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో దుకాణాలు నడిపాం. ఉన్న షాపులు తగ్గించి, పర్మిట్ రూమ్స్ పెట్టి, టైమింగ్స్ తేసేసి, బెల్టుషాపులు లేకుండా చూసి, వాల్యూమ్స్ తగ్గించి? ప్రజలకు మంచిచేసేలా చూశాం.'అని జగన్ కూటమి సర్కారు గురించి విమర్శలు గుప్పించారు.

# నేతన్నలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

-నాలుగు నెలలైనా అమలుకు నోచని హావిరీ



**విజయవాడ,అక్టోబర్17(నినాదం న్యూస్):**
దసరా పండుగకు చేనేత సొసైటీల్లో వస్త్ర విక్రయాలకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని ఆశించిన నేతన్నలకు నిరాశే మిగిలింది. పండుగకు ఇచ్చే రిబేటుపై ప్రభుత్వం ఎటువంటి ప్రకటనా చేయలేదు. దీంతో సాదాసీదాగానే వస్త్ర వ్యాపారం సాగింది. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకున్న నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హావిరీ ఇచ్చారు. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలవుతున్నా ఈ హావిరీ అమలుకు నోచుకోలేదు. మరోపక్క రిబేటు, యార్న్ సబ్సిడీ పాత బకాయిలను ప్రభుత్వం విడుదల చేయలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హావిరీలను కూడా అమలు చేయక పోవడంతో నేతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, రాష్ట్ర విభజన తర్వాత 2014%-%19 మధ్యకాలంలోనూ చేనేత వస్త్ర ఉత్పత్తుల అమ్మకాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాయి. పండుగల రోజుల్లో సొసైటీల్లో వస్త్ర విక్రయాలపై 30 శాతం రిబేటు ప్రకటించాయి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత వస్త్ర విక్రయాలకు ప్రభుత్వాలు ఇచ్చే ప్రోత్సాహలను, సొసైటీలకు విడుదల చేయాల్సిన రాయితీ బకాయిలను నిలిపి వేసింది. తాజాగా టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది జూల్కై 13న రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత కృష్ణాజిల్లా పెడన, గూడూరు మండలాల్లో పర్యటించి ప్రసిద్ధి చెందిన చేనేత సొసైటీలను పరిశీలించారు. నేతన్నలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ప్రకటించారు. దీంతో గత టిడిపి హయాంలోలాగా సొసైటీల్లో వస్త్ర విక్రయాలపై పండుగలకు ప్రభుత్వం 30 శాతం రిబేటు ప్రకటిస్తుందని, తద్వారా ఈ ఏడాది వస్త్ర వ్యాపారం పెరుగుతుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. కృష్ణాజిల్లాలోని 37 సొసైటీల్లో ప్రతి ఏటా సగటున రూ.11.99 కోట్ల విలువైన 7,02,633 విరీటర్ల చేనేత వస్త్రాల ఉత్పత్తి జరుగుతోంది. వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండుగలకు గతంలో 30 శాతం రిబేటు ప్రకటించారు. ఆయా సందర్భాల్లో సొసైటీల్లో 35 శాతం వరకు చేనేత వస్త్ర విక్రయాలు పెరిగాయి. తాజాగా రిబేటుపై ప్రకటన చేయకపోవడంతో దసరా పండుగకు సాదాసీదాగానే వస్త్ర వ్యాపారం సాగింది. 2016%-%17 నుంచి 2018%-%19 వరకు మూడేళ్లలో పండుగలకు ప్రకటించిన 30 శాతం రిబేటు రూ. 6.11 కోట్లు, యార్న్ సబ్సిడీ మరో రూ. 6.96 కోట్లు మేర సొసైటీలకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయలేదు.

## వాహనాలతో తిరుమలలో
# పర్యావరణ సమస్యలు

-ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పై టిటిడి దృష్టి

**తిరుమల,అక్టోబర్ 17 (నినాదం న్యూస్):**
తిరుమ లలో పర్యావరణ సమస్య లతో పాటు వాహనాల రాకపోకలు నానాటికీ పెరుగుతున్న దృష్ట్యా తిరుమల ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (టిఐటిఎంఎస్) తక్షణమే అవసరమని టీటీడీ అడిషనల్ ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి అన్నారు. గురువారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సీవీఎస్‌వో శ్రీధర్, ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి ట్రాఫిక్ నిర్వహణపై సుదీర్ఘంగా సవిరీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నిర్వహణకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేయాలని పేర్కొన్నారు. టీటీడీ కాప్స్, తిరుమల పోలీస్, ఆర్టీఏ, టౌన్ ఎ లానింగ్, ఏపీఎస్‌ఆర్టీసీ, ఇంజినీరింగ్, రెవెన్యూ, జీఎం ట్రాన్స్‌పోర్ట్ సభ్యులుగా ఉన్న కో-ఆర్డినేషన్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలను అంచనా వేసి వారంలోగా సిఫార్సులు అందజేయాలని కోరారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీ పాయింట్లయిన గోకులం, ఏటీసీ, రాంభగీచా, తదితర ప్రాంతాలను గుర్తించాలని, దర్శనం వచ్చే భక్తుల కోసం నిర్దిష్ట మార్గాలు , పార్కింగ్ స్థలాలను కేటాయించాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి అదనపు బలగాల కేటాయింపు, అన్ని భవిష్యత్ నిర్మాణాలలో, మల్టీ-లెవల్ పార్కింగ్ సౌకర్యాలు తప్పనిసరి చేయాలని అన్నారు. డిజిటల్‌తో ట్రాఫిక్, పార్కింగ్ అప్‌డేట్‌ల కోసం ప్రత్యేకమైన మొబైల్ యాప్‌ను తయారు చేయాలని వెల్లడించారు.

## సమస్యల నుంచి
# ప్రజల దృష్టిని మరల్చే యత్నం

విచారణ అనంతరం విరీడియాతో సజ్జల

**అమరావతి,అక్టోబర్17(నినాదం న్యూస్):**
ఏపీలో నెలకొన్న సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి వైసీపీ నాయకులపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తుందని వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. టీడీపీ కార్యాలయంపై దాడికేసులో మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో విచారణ అనంతరం ఆయన విరీడియాతో మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం వైసీపీ (జఅఖ) పార్టీకి చెందిన నాయకులపై దాడులు, అక్రమ కేసులు పెడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి తప్పుడు వాంగ్మూలం సృష్టించి వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారని మండిపడ్డారు. ఘటన జరిగిన రోజున బద్వేలులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో ఉన్నానని, దాడికేసులో తన ప్రమేయం లేదని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు స్వేచ్ఛగా తిరుగకుండా ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వైసీపీ నాయకులు ఏం చేసినా వైసీపీ నాయకులు బెదిరిపోరని, కళ్లు మూసుకుని, తెరుచుకునే లోగా ఎన్నికలు వస్తాయని గుర్తించుకోవాలని తెలిపారు. వైఎస్ జగన్ పాలనలో ఆధారాలు లేకుండా ఎవరిపై కేసులు నమోదు చేయలేదని వెల్లడిరచారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తప్పుడు ఆలోచనలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయాలని భావించడం ప్రజాస్వామ్యంలో కాదని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ దుర్మరణం

**అమరావతి,అక్టోబర్17(నినాదం న్యూస్):**
మన్యం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విధులకు హాజరయ్యేందుకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందాడు. ఎల్విన్‌పేట పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ బుల్లిబాబు గురువారం కురుపాం మండలం జగడ-నీలకంఠంపురం ఘాట్‌రోడ్డు నుంచి బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పింది. దీంతో ఏఆర్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కానిస్టేబుల్ మరణం పట్ల జిల్లా పోలీసు అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

# మణుగూరులో కొమరం భీమ్ వర్ధంతి

- భారీగా పాల్గొన్న ఆదివాసీలు
- పోరాటయోధుడికి ఘన నివాళి





**మణుగూరు అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** ఆదివాసీల ముద్దుబిడ్డ పోరాట యోధుడు జెల్ జంగిల్ జమీన్ కార్యదీక్షుడు కొమరం భీం వర్ధంతి వేడుకలను మణుగూరులో గురువారం ఘనంగానిర్వహించారు. వర్ధంతి సందర్భంగా ఆదివాసీలు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు. పోరాట యోధుడికి ఆదివాసులు ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు అంబేద్కర్ సెంటర్లో ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసి గిరిజన హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు కొమరం భీమని ఆయన సేవలను కొనియాడారు. ఆదివాసీలు అణగారిన వర్గాల హక్కుల కోసం వీరోచిత పోరాటం చారిత్రాత్మ మైందని ఆయన అన్నారు. నిజాం ప్రభుత్వం గిరిజనులకు వ్యతిరేకంగా సాగిస్తున్న దౌర్జన్యకాండ ధమనకాండ కు వ్యతిరేకంగా కొమరం భీమ్ ప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేశాడని అన్నారు. ఆదివాసుల సామాజిక న్యాయం హక్కు అని 1928 నుంచి 1940 వరకు యుద్ధభేరి మోగించి నిజాం ప్రభుత్వ సైన్యానికి చుక్కలు చూపించాడని అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం స్వయం పాలన అస్తిత్వం అటవీ హక్కుల పోరాటయోధుడని కొమరం భీమ్ సేవలు శిరస్మరణీయంగా ఉంటాయని అన్నారు. ఆదివాసీల భూ రక్షణ చట్టం1/70 చట్టాన్ని గత ప్రభుత్వము అమలుపరచకపోవడంతో గిరిజనులు పెద్ద ఎత్తులో నష్టపోవడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. అటవీ భూములు అన్యాక్రాంతమై పోతున్న ప్రభుత్వాలు చూసి చూడనట్టు ఉండటం వలన ఇప్పటివరకు ఆదివాసీలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రజా పాలన ఏర్పడిన తర్వాత ఆదివాసుల హక్కుల కోసం చట్టాలు కూడా చేయడం జరుగుతుందని అన్నారు. ఎప్పటినుంచో పెండింగ్లో ఉన్న గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన పోడు భూములకు ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టాలు ఇవ్వటం జరిగిందని ఆయన అన్నారు. ఆదివాసు హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధహక్కులను కాపాడి తీరుతుందని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో పీసీసీ సభ్యులు చందా సంతోష్ కాటబోయిన నాగేశ్వరావు మండల అధ్యక్షుడు వీరి నాకి నవీన్ ఆవుల సర్వేశ్వరరావు కూచిపూడి బాబు గుడి వెంకటేశ్వరరావు రమేషు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడుగా చందూనాయక్



**కారేపల్లి అక్టోబర్ 17 నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడుగా కారేపల్లికి చెందిన భూక్య చందూనాయక్ ను నియమిస్తూ చైర్మన్ చీమ శ్రీనివాస్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు రాష్ట్రాలు ఉమ్మడిగా ఉన్నప్పుడు గిరిజన బంజారా సామాజిక వర్గానికి చెందిన చందూనాయక్ కారేపల్లి మండల టీఆర్ఎస్ అధ్యక్షుడుగా పని చేశారు. అంతే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాలతో జిల్లా ఉపాధ్యక్షుడుగా నియామకమైన చందూనాయక్ ను పలువురు అభినందించారు.

## మానవీయ విలువలను ప్రపంచానికి అందించిన జ్ఞాన ఘని వాల్మీకి



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 17( నినాదం న్యూస్):** ౧హానీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాల యంలో వాల్మీకి జయంతి, కొమరం భీం వర్ధంతి సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కలెక్టర్గురువారం సమీ కృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొమరం భీం వర్ధంతి చిత్రపటాలకు పూలమా లలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి జయంతిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహా కవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని.. దాని ద్వారా సమాజానికి అనేక విలువ లను అందించారని. మానవీయ విలువలను ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన జ్ఞాన ఘని.. మహర్షి వాల్మీకిలి కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణమ ని..అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అను కున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామన్నారు . అనంతరం కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వర్ధంతి వేడుకలలో నిర్వహించారు. ఆదివాసి ఆత్మగౌరవానికి ప్రతీక కొమరం భీమ్ అని జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు.తమ భూమిలో తమదే అధికారం అని (భూమి. అడవి.నీరు మాదే) అనే నినా దంతో ఉద్యమించి వీరమరణం పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్, గిరిజన సంక్షేమ అధికారి, సంబంధిత నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం





**పినపాక, అక్టోబర్ 17, (నినాదం న్యూస్):** పినపాక మండల పరిధిలోని నూతన బస్టాండ్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. జానంపేట గ్రామం లో రైతుల సహకారంతో నిర్మించిన బస్టాండ్ ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ రైతులు అందరూ కలిసి ప్రజలకు ఉపయోగపడే ఒక మంచి కార్యక్రమాన్ని ప్రారంభించి రైతే రాజు అని నిరూపించినటువంటి రైతులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పాయంని రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. రైతులకు, స్థానిక ప్రజానీకానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, స్థానిక రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు అస్తిత్వం కోసం మరో పోరాటం..

### జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క






**ఆసిఫాబాద్ అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** కొమురం భీమ్ 84 వర్ధంతి సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, సీతక్క ఘనంగా నివాళులు అర్పించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కెరమేరి మండలం, జోడే ఘాట్ గ్రామంలో గురువారం రోజున కొమురం భీమ్ విగ్రహానికి, శృతి చిన్నహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన దర్బార్‌లో సీతక్క ప్రసంగిస్తూ, ఆదివాసులు, గిరిజనులు తమ ఆస్థిత్వం కోసం మరో పోరాటం చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. జోడే ఘాట్ ప్రాంతాన్ని ఆరు కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందెల కార్యక్రమాలు చేపడుతమని అన్నారు. ఒకప్పుడు ఐటీడీఏ స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థగా ఉండి, నేడు నిర్వీర్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయినా, ఆదివాసీల అభివృద్ధి మాత్రం జరగలేదని అన్నారు. ఐ టి డి ఏ ను ప్రక్షాళన చేస్తామని, ఆదివాసి గిరిజనులతో సలహా మండలి ఏర్పాటు చేసి, వారి సూచనలు సలహాలు పరిగణలోకి తీసుకొని ఐటిడిఏ ద్వారా గిరిజన ఆదివాసుల అభివృద్ధి చెందాలాగా కార్యక్రమాలు చేపడతామన్నారు. జోడెడ్ ప్రాంతంలో 6 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని అన్నారు. పోరు గ్రామాలైన జోడే ఘాట్ 12 గ్రామాలలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. రాంజీ గోండ్, బిర్సా ముండా, సమ్మక్క సారక్క, కొమురం భీమ్ లాంటి గిరిజన నాయకులు అస్తిత్వం కోసం హక్కుల కోసం పోరాడినారని, అదే బాటలో వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఏ విధంగా అయితే నిధులు నియామకాలు, స్వరాష్ట్రం ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ ఉద్యమం ఏ విధంగా సాగిందో, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని తెలిపారు. అటవీ హక్కుల చట్టం కింద60 వేల పోడు పట్టాలు గిరిజనులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఆదివాసీలు జీవనోపాధి కోసం, పోడు భూములలో సాగు చేసుకుంటుంటే, అటవీ శాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి ఆదివాసి గిరిజనులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అటవీ శాఖ అధికారులు తమ పరిధి దాటి, ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జోడగాట్ ప్రాంతంలోని 12 గిరిజన గ్రామాలలో వారి హక్కుల కోసం, స్థానికేతరులు ఎవరు కూడా వారి భూములు ఆక్రమించుకోకుండా అటవీ పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈవిషయంపై జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ ద్వారా, సర్వేలు చేసి నివేదికలు ఇవ్వాలని కోరారు. కొమరం భీమ్ ప్రాజెక్టు అభివృద్ధి చేసి టూరిజంఅభివృద్ధి చేస్తామని అన్నారు. కొమరం భీం ప్రాజెక్టులు పూర్తి సామర్థ్యం మేరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆదివాసి గిరిజనుల కోసం రెండు కోట్ల 70 లక్షలతో గిరిజన సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. జోడేగాట్ 12 గిరిజన గ్రామాలలో మౌలిక సౌకర్యాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జైనురులో జరిగిన సంఘటన నేపథ్యంలో, గిరిజన సంఘాల నాయకులను ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు గోడెం నగేష్, ఎమ్మెల్సీ దండ విట్టల్, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, ప్రేమ్ సాగర్ రావు, వెడ్మ బొజ్జి,పాల్వాయి హరీష్ బాబు,జిల్లా కలెక్టర్లు వెంకటేష్ దోత్రే, జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, కొమరం భీమ్ మనవడు సోనేరావు, ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు, అన్ని శాఖల అధికారులు, గిరిజనులు పాల్గొన్నారు.

## మహా ఆదికవి వాల్మీకి మహర్షి.. : మున్సిపల్ కమిషనర్ వెంకటేష్



**పెద్దపల్లి,అక్టోబర్ 17(నినాదం):** రామాయణం రచించిన గొప్ప మహా ఆదికవి వాల్మీకి మహర్షి అని మున్సిపల్ కమిషనర్ అకుల వెంకటేష్ అన్నారు.ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని గురువారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, ఆఫీసు సిబ్బంది ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ రామాయణం రచించి ఆదికవిగా పేరు ప్రఖ్యాతలుగాంచిన వాల్మీకి సంస్కృత సాహిత్యంలో అతను మొదటి పురాణ గాథను రచించారని, అందుకే ఆయనకు ఆదికవి అని బిరుదు వచ్చిందని తెలిపారు. వాల్మీకి రచించిన రామాయణాన్ని మతపంమైన ప్రాముఖ్యత మాత్రమే కాదని జీవితంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలు నేర్పే జీవిత పాఠంగాను గుర్తింపు ఉందని, గ్రంథాన్ని అందించిన మహా ఆదికవి వాల్మీకి మహర్షికి అని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తూముల శుభాష్, బొంకురి భాగ్యలక్ష్మి సన్నీ, పాగాల సోనీ శ్రీకాంత్, తాడూరి పుష్పకళ శ్రీమాన్, టిపిఎస్ వినయ్,జే.ఏ.ఓ. నాగవేణి, జూనియర్ అసిస్టెంట్ రామకాంత్,అనిల్,సానిటరి ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి,పులిపాక రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటమైసమ్మ జాతర హుండీ ఆదాయం లెక్కింపు

- గత సంవత్సరం కంటే స్వల్పం గా పెరిగిన ఆదాయం





**కారేపల్లి, అక్టోబర్ 17 నినాదం న్యూస్:** మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో వారం రోజులపాటు జరిగిన కోటమైసమ్మ జాతరకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ ఆద్వర్యంలో గురువారం లెక్కించారు. హుండీల ద్వారా రూ.7,03,006లు వచ్చినట్లు దేవాలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు తెలిపారు. గత ఏడాది కంటే ఈసంవత్సరం రూ.7వేలు ఎక్కువగా వచ్చినట్లు పేర్కొన్నారు జాతర విజయవంతంగా జరిగేందుకు కృషి చేసిన పోలీస్ శాఖ , భక్తులు, స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది కొండకింది వేణుగోపాలాచార్యులు, అనిల్ కుమార్ ,పగడాల మోహనకృష్ణ, పర్సా సాయి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి రైల్వే స్టేషన్ సమస్యలపై ఎంపీ ఈటలకు వినతి



**కారేపల్లి అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** కారేపల్లి రైల్వే స్టేషన్ సమస్యలపై బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్‌కు రైల్వే స్టేషన్ కన్సల్టేటీవ్ సభ్యులు తురక నారాయణ వినతపత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా ఏజన్సీలో అధిక ఆదాయం వస్తున్న కారేపల్లి రైల్వే స్టేషన్‌లో గతంలో అనేర రైలు ఆగేవని వాటిని పునరుద్ధించాలని, రైల్వే బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని, డొర్నకల్ , భద్రాచలం రోడ్ మార్గంలో రద్దు చేసిన రైళ్లు అన్నింటిని పునరుద్ధించి కారేపల్లి జంక్షన్‌లో హాల్టింగ్ ఇవ్వాలని వినతిలో కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ ఈటెల కారేపల్లి రైల్వే సమస్యలను కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకవెళ్తానని హామీ ఇచ్చినట్లు తురక నారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు గొడుగు శ్రీను, జంగ వెంకటేశ్వర్లు, తాళ్లూరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జీవితం ఆదర్శప్రాయణీయం

- జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**జవహర్ నగర్, అక్టోబర్ 17: (నినాదం న్యూస్ ):** వాల్మీకి జీవితం ఆదర్శప్రాయణీయమని, పరిపాలనను కళ్ళకు కట్టేలా రామాయణం ప్రజలకు నైతిక పరివర్తనను వెల్లడిస్తుందని తెలిపిన మహానీయుడని, వాల్మీకి చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. శ్రీవాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని మేయర్ శాంతి కోటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతంలో రచించిభారతావనికి అందించాడని, ధర్మాన్ని అనుసరించి మానవుడి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేశాడని అన్నారు. మేయర్ శాంతి కోటేష్ గౌడ్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ,కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, పల్లపు రవి, ప్రేమల శ్రీనివాస్, శారదమనోధర్ రెడ్డి, నవీన్ కుమార్, మేనేజర్ నగేశ్, ఆర్వో ప్రభాకర్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిలో వాల్మీకి జయంతి ఉత్సవాలు




**మణుగూరు అక్టోబర్ 17( నినాదం న్యూస్) :** మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మణుగూరుసింగరేణి కాలరీస్ సంస్థలో గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని సింగరేణి యాజ మాన్యం తరపున మణుగూరు జనరల్ మేనేజర్ దుర్గం రామ్ చందర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిఎం మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. వాల్మీకి మహర్షి ఎక్కడో అటవీ ప్రాంతంలో రత్నాకర్‌గా పుట్టి పెరిగి వాల్మీకి జీవిత గాథ నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆయన అన్నారు. ఆయన పట్టుదల కృషి విజయానికి నాంది పలికిందని, ప్రజల మనోభావాలను సంపూర్ణంగా ఆకలింపు చేసుకుని భావ ప్రకటనలు చేసే వారిని ఆయన అన్నారు. సుదీర్ఘకాలంగా ఎంతో పట్టుదలతో తపో దీక్షతో జ్ఞానోదయం పొందిన వాల్మీకి 24వేల శ్లోకాలు ఆరు ఖండాలుగా విభజించి. పరమ పావనమైన రామాయణాన్ని దేవనాగరి లిపితో రచించారని తద్వారా సుస్థిర స్థానం పొందగలిగారని ఆయన అన్నారు. ఎంతో కృషి పట్టుదల కఠోర దీక్షతో సాధించిన శ్లోకాలను నేటి తరాలకు కూడా ఉపయోగపడుతుందంటే అతిశయోక్తి లేదని ఆయన అన్నారు. ఆయన భావాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాల్మీకి గాథలు నేటియువతరం స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత వ్యక్తిత్వం, సమాజంలో సుస్థిర స్థానం సంపాదించుకో వాలని జిఎం పిలుపునిచ్చారు. రామాయణ గాథలు వాల్మీకి గాథలను వేర్వేరుగా చూడకుండా వాటిని స్ఫూర్తిగా తీసు కోవాలని యువతరానికి పిలుపునిచ్చారు. వాల్మీకి మహర్షి పట్టుదల కృషిని నేటి యువతరం స్ఫూర్తిగా తీసు కొని ఏదైనా సాధించవచ్చునే భావంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్ఓడి జిఎం శ్యాంసుందర్ ఏజీఎం వెంకటేశ్వర్లు శ్రీనివాసు రమేష్ అనురాధ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

- కలెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం న్యూస్):** కరీంనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ని కలిసి కరీంనగర్‌లో వివిధ సమస్యలపై చర్చించి వాటిని సత్వరమే చేపట్టాలని కోరామన్నారు. కరీంనగర్ నగరంలో గత ప్రభుత్వం సుమారు 346 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టు టకు ముఖ్యమంత్రి హామీ నిధులు మంజూరైనవి. అందులో సుమారు 3కోట్ల వరకు పనులు పూర్తి కాబడి ప్రజా వినియోగంలోకి రాబడినవి. కానీ సుమారు 50 కోట్ల పనులు ఇంకా ప్రారంభించలేదు. వాటిని వెంటనే ప్రారంభించుటకు సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశిం చుటకు కలెక్టర్‌ని కోరినారు. పద్మనగర్ జంక్షన్‌లో స్మార్ట్ సిటీ నిధులతో మంజూరి కాపాడిన అన్నమయ్య జంక్షన్ అభివృద్ధి పనులు మంజూరు కాబడి టెండర్ కూడా పూర్తి కాబడి ఇంకా పనులు ప్రారంభించలేదు. కావున వెంటనే ప్రారంభించుటకు ఆదేశాలు జారీ చేయటకు కోరినారు. మానేరు డ్యాం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో హస్నాపూర్ గ్రామానికి చెందిన కొందరు వారికి సంబంధించిన ఆస్తులు ముంపుకు గురైనప్ప టికిని వారికి ప్రత్యామ్నాయంగా ఇంటి పట్టాలు మంజూరు చేయుటకు కోరినారు. ఇట్టి విషయమై హైకోర్టు కూడా వారికి వెంటనే ఇండ్ల పట్టాలు మంజూరు చేయుటకు ఆదేశించింది. కానీ జిల్లా యంత్రాంగం ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. ఈ విషయమై కలెక్టర్‌ని వెంటనే చర్యలు చేపట్టుటకు ఆ లబ్ధిదారులకు గృహ పట్టాలు ఇవ్వాలని కోరారు.

# అఖిలపక్ష నాయకులతో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

- రాజకీయ పార్టీల సమక్షంలో లబ్ధిదారులను గుర్తించాలి
- అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి
- మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్



**కారేపల్లి అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఆరు హామీల్లో ప్రధానమైనది ఇందిరమ్మ ఇళ్లు ,పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపులపై లబ్ధిదారులను గుర్తించేందుకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోగా. దీనికి సంబంధించిన గ్రామపంచాయతీల స్థాయిల్లో ఏర్పాటు చెసే కమిటీలలో గ్రామస్థాయిలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులను అఖిలపక్ష పార్టీలను మరియు గ్రామ పెద్దలను కలుపుకొని కమిటీలు ఏర్పాటు చేసి నిజమైన అర్హులైన లబ్ధిదారులను ఎంపికలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సింగరేణి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు దళారీలకు దండుకునేంత అన్నట్లుగా పారదర్శకంగా జరగకుండా అధికార పార్టీ జోక్యంతో అర్హత కలిగిన వారు పథకాలకు దూరమయ్యారని వారు గుర్తు చేశారు. అదే తప్పిదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దని ప్రభుత్వానికి గుర్తు చేశారు. అఖిలపక్ష పార్టీలను మరియు గ్రామ పెద్దల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ ,మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ ,నాయకులు గుగులోత్ తేజా నాయక్, ఎన్ వి రాకేష్ ,ధరావత్ సక్రు ,పులకని సత్తిరెడ్డి,వేములపల్లి వీరన్న, కొయ్యల శ్రీనివాస్, బిక్కసాని భాస్కర్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి చరిత్ర చిరస్థాయిలో నిలుస్తుంది

### - జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర నిలిచి ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్ర ఫటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇతిహాసాల్లో మొదటిది రామాయణం అని, పెద్దది మహాభారతమని అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి అని అయన వివరించారు. వాల్మీకి ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్లు మహేశ్ బాబు, శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరి ధిలోని వరంగల్ 16వ డివిజన్ జాన్ పాక కి చెందిన బొమ్మగాని లావణ్య- దిలీప్ కుమార్ ల కుమార్తె చిరంజీవి సిరి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చల్లా కానుక అందజేసిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్. ఈ కార్యక్రమంలో జాన్ పాక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గాద్దుల రాజు, జక్కుల రాజు, జమీల్, రాజేష్, దిలీప్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

### -భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్ :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మహర్షి వాల్మీకి యొక్క సందేశాలు సమాజాన్ని సద్గుణ మార్గంలో నడిపే విధంగా ఉంటాయని అన్నారు. వాల్మీకి జీవితం, సాహిత్య సేవలు, సమాజానికి ఎంతో ఆచరణాత్మకమని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వాల్మీకి, ప్రాచీన భారతీయ సంస్కృతి, సాహిత్యంలో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. రామాయణం వంటి మహా కావ్యాన్ని రచించి, సామాన్య ప్రజలకు నైతికత, ధర్మం, మరియు జీవన సారాన్ని నేర్పించారని అన్నారు. వాల్మీకి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆదేశాలతో గుడుంబా స్థావరాలపై దాడులు

### - మరిపెడ ఎస్సై సతీష్



**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 17(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాద్ కేకన్ ఉత్తర్వుల మేరకు మరిపెడ మండలంలోని గాలివారి గూడెం టిలాఫత్ తండాలో మరిపెడ ఎస్సై సతీష్ మరియు పోలీస్ సిబ్బందితో గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించగా 300 లీటర్ల బెల్లం పానకాని ధ్వంసం చేసి,20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్ :**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భూపాల్ పల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలో గురు వారం వీళ్లకు సంబంధించిన 11 మండలాల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎన్నికలలో ఎస్సీ సెగ్మెంట్ ఉన్న ప్రతి గ్రామాలలో పోటీ చేసి ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సమావేశంలో చర్చించుకున్నారు. అనంతరం భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్, భూపాల్ పల్లి ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు బౌత్ రమేష్, మిగతా మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన నిరుపేదలకు అందాలి

### -జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయ సమావేశపు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లతో కలసి అన్ని శాఖల అధికారులతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో నిర్లక్ష్యం జరిగితే అధికారులపై డిసిప్లినరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూమి లేని నిరుపేదలకు భూమి ఇవ్వాలని అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. రుణాలు పొందిన లబ్ధిదారులకు సకాలంలో సబ్సిడీ మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విడతల వారీగా సబ్సిడీ మంజూరు చేయడం వల్ల లబ్ధిదారులకు ఆర్థికభారం అవుతుందని ఆయన తెలిపారు. సకాలంలో సబ్సిడీ జమ కాకపోవడం వల్ల సిబిల్ స్కోర్ తగ్గిపోయి లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ఎక్కువ మంది లబ్ధిదారులు వినియోగించుకునే విధంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ పథకం వల్ల పేదల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. కోపరేటివ్ లేబర్ సొసైటీలు ఐదు ఉండగా ఒకటి ఎస్సి, ఒకటి ఎస్టికి ఉన్నదని, ఎలాంటి కొలెట్రాల్ సెక్యూరిటీ లేకుండా ఎస్సీలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. బ్యాంకు రుణాలు మంజూరు చేసేందుకు అన్ని బ్యాంకుల కంట్రోలర్లు చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కులో స్థల కేటాయింపులో ఎస్సీలకు రోస్టర్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎంను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పేద కుటుంబాలకు చెందిన చిన్నారులు ఉంటారని వారందరికీ పోషకాలతో కూడిన ఆహారం అందించాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల సేవలను నిరంతర పర్యవేక్షణ చేయాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో ఇల్లు లేని నిరుపేద ఎస్సిలకు ఇండ్లు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. మరుగుదొడ్లు లేని ఎస్సి కుటుంబాలను గుర్తించి మరుగుదొడ్లు మంజూరు చేయాలని, ఆరుబయట మల విసర్జన చేయడం సామాజిక నేరమని ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి వినియోగించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విచారణ పేరుతో కాలయాపన చేయొద్దని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదులో ఎలాంటి విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వాల నుండి వేతనాలు తీసుకుంటున్నామని ప్రజలకు సేవలందించాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. దేశం మొత్తం పర్యటిస్తూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, విధుల నిర్వహణ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎస్సి కమిషన్ డిసిప్లీనరి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అన్ని శాఖల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమలుతీరును సమీక్షించిన ఆయన జిల్లా కలెక్టర్ ను, ఎస్పి, అధికారులను అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో జాతీయ ఎస్సి కమిషన్ సంచాలకులు డా సునీల్ కుమార్ బాబు, రీసెర్చ్ అధికారి వరప్రసాద్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, ఆర్డిఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు. పాల్గొన్నారు.

## ఆరోగ్య వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం

### • భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఆరోగ్య కార్యకలాపాలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారలోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని అంగన్వాడి కేంద్రాలలో చేర్చాలని తెలిపారు. అలాంటి చిన్నారుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేయాలని సూచించారు. అన్ని ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సమితి సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. యాస్పిరేషనల్ బ్లాకు మండలాలైన పలిమెల, మహా ముత్తారంలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో ఏ ఎన్సీ రిజిస్ట్రేషన్స్ 98 శాతం జరుగుతున్నాయని నూరు శాతం చేయాలని పేర్కొన్నారు. ఆరోగ్య సేవల అభివృద్ధి, ఆరోగ్య సదుపాయాల విస్తరణ, టీకాల పంపిణీ, మాతాశిశు సంరక్షణ కార్యక్రమాలు మరియు గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహణను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వైద్య సేవల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంపై ప్రణాళికలు రూపొందించారలని సూచించారు. ప్రతి ఒక్కరికీ సత్వర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యా సంస్థలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిరంతరం వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, అత్యవసర చికిత్స సేవలను మరింత మెరుగుపరచడం వంటి అంశాలపై వైద్యాధికారులు దృష్టి సారించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాని కి ధికారి డా మధుసూదన్,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య, డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం సమశోధిని ప్రారంభోత్సవం

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** నేడు కిట్స్ వరంగల్ లో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ యస్ టి ఈ) కిట్స్ స్టూడెంట్ విద్యార్థి చాప్టర్, కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) వారి యొక్క టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్)తో పాటుగా 10 విభాగాలు సంయుక్తంగా జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం యొక్క సుమశోధిని 24 ప్రారంభోత్సవం 18,19 అక్టోబర్ 24 వరకు నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిఇ ఎలక్ట్రికల్ ఆర్ అండ్ డి, సీనియర్ ప్రిన్సిపల్ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ గౌరవ్ కుమార్ అగ్రా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు అధ్యక్షత వహించగా, కోశాధికారి పి నారాయణ రెడ్డి ఫెస్ట్ ను గ్రేస్ చేస్తారు. ఈ సం దర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ సమ్ శోధి.ని 24 యొక్క థీమ్ సరిహద్దులు దాటిన ఆవిష్కరణ అని పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్ డిసిప్లినరీ ఇంజినీరింగ్ రంగాలలో అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను పంచుకోవడానికి, నేర్చుకోవడానికి ఇది సాంకేతిక వేదిక అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో డీన్ స్టూడెంట్ ఎఫైర్స్, ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్ ఎం శ్రీలత అసోసియేట్ డీన్, ప్రోగ్రామ్ కో- కన్వీనర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఎం నరసింహారావు,ఐ యస్ టి ఈ కిట్స్ చాప్టర్ చైర్మన్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్ టి మధుకర్ రెడ్డి, కో-కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎస్ సునీల్ ప్రతాప్ రెడ్డి, డాక్టర్ బి విజయ్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, పిఆర్ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి,డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్ఓడీలు, ఫ్యాకల్టీ కో- ఆర్డినేటర్లు, ఐయస్ టిఈ కిట్స్ విద్యార్థి చాప్టర్ ప్రెసిడెంట్ ఎ అభిచరణ్, టెక్నికల్ క్లబ్ విద్యార్థి ప్రధాన కార్యదర్శులు నిషాత్ సుల్తానా,వి సిద్దార్థ, 3000 పైబడిన విద్యార్థులు రెండు రోజుల టెక్ ఫెస్ట్‌లో చురుకుగా పాల్గొంటారు.

# రెండవ డాక్టరేట్ పూర్తిచేసిన బరపాటి గోపి



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ ఏ వి వి కాలేజీ జూనియర్ ఫిజికల్ డైరెక్టర్ గా ఉద్యోగం చేస్తున్న బరుపాటి గోపీ తన మొదటి డాక్టరేట్‌ను సైకాలజీ లో పూర్తి చేసినారు, సైకాలజిస్ట్ గా, మోటివేటరుగా లక్షల మంది జీవితాలను ప్రభావం చేసినారు. ఇప్పుడు 16-10-24 శారీరక విద్యలో మరో డాక్టరేట్ పూర్తి చేసిన ఫిజికల్ డైరెక్టరగా తెలంగాణా లోనే అరుదైన ఘనత సాధించిన వ్యక్తి నిలవడం విశేషం శారీరక విద్యలో డాక్టరేట్,థీమ్ పేరు క్రీడా శరీరక ప్రదర్శనపై మనోసామాజిక విధానాల ప్రభావం నాకు సన్‌రైజ్ యూనివర్సిటీ, అల్వార్, రాజస్థాన్ నుండి శారీరక విద్యలో డాక్టరేట్ ప్రదానం చేయబడినది. నా పరిశోధన వివిధ మనోసామాజిక విధానాలు క్రీడాకారుల ప్రదర్శనపై కలిగించే ప్రభావాన్ని అర్థం చేసుకోవడంపై దృష్టి సారించింది. ముఖ్యంగా క్రీడల్లో విజయాన్ని అందించే మానసిక, శరీరక వ్యూహాలను మెరుగుపరచడంపై నాకు ఈ డాక్టరేట్. డాక్టర్ నల్లేలా శ్రీనివాస్ (మార్గదర్శకుడు), ప్రొఫెసర్ ప్రభాకర్ రెడ్డి ఇందిరా గాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ, (సహమార్గదర్శకుడు (కో -గైడ్ )గైడెన్స్‌లో అందించబడినది. బాహ్య పరిశీలకులు గా డాక్టర్ రాజ్‌కుమార్ శర్మ,డాక్టర్ వర్తికా (ఉత్తరప్రదేశ్ నుండి) నా పరిశోధనను మూల్యాంకనం చేశారు. తనకు సహకరించిన కుటుంబ సభ్యులకు, ఏ వి వి కాలేజీ సెక్రెటరీ డాక్టర్ చంద్ర విజయ్ కుమార్ కి, ఏ వి వి లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్ కి, ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి కి, ఏ వి వి స్టాఫ్, మిత్రులకు,తన మహబూబియా స్కూలు గురువు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్, వెంకన్న, కొమురెల్లి, సీ కే ఎం కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ నిమ్మ మోహన్ రావు కి, ఖాన్, కొడ్ గిరి మేడం (మహారాష్ట్ర) ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కొమరం భీమ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పోరాడాలి



**మంగపేట, అక్టోబర్ 17 ( నినాదం న్యూస్ ) :** ఆదివాసీలు తమ హక్కుల సాధన కోసం కొమరం భీమ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని తుడుందెబ్బ ములుగు జిల్లా మంగపేట మండల అధ్యక్షులు దబ్బుల ముత్యాలరావు అన్నారు. కొమరం భీమ్ వర్ధంతిని ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో, జిల్లా సరిహద్దు గ్రామమైన అకినేపల్లిమల్లారం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ మంగపేట మండల అధ్యక్షులు దబ్బుల ముత్యాలరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇంత కాలమైనా ఆదివాసీల బతుకులు మాత్రం మారలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కులు కాలరాయబడుతున్నాయన్నారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతున్న కొమరం భీమ్ ను జోడేఘాట్ అడవుల్లో 1940 అక్టోబర్ 27 న ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీజ శుద్ధ పౌర్ణమి రోజున కాల్చి చంపారని తెలిపారు. అప్పటి నుంచీ ఆ తిథి రోజునే కొమరం భీమ్ వర్ధంతి జరుపుకోవడం ఆదివాసీల ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు అయ్యోరి యానయ్య,మడి శోభన్, చాద మల్లయ్య, కుర్సం రమేష్, జబ్బ రవి, పొదెం మల్లిఖార్జున్, పోతుబోయిన వెంకటేశ్వర్లు, అప్పినబోయిన కృష్ణ, సెగ్గం చిన్న, కంతి సీతయ్య, దబ్బుల నాగయ్య, రూప భద్రయ్య, నాగుల రవి, సెగ్గం ప్రవీణ్, నవీన్, అప్పినబోయిన ప్రవళిక, అనిత, అంజలి, మాజీ సర్పంచ్ అప్పినబోయిన నరసింహమూర్తి, శివ, రాజేశ్వరి, రాధ, విజయలక్ష్మి, అప్పినబోయిన శైలజ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం : ఎమ్మెల్యే మందుల



**తుంగతుర్తి,అక్టోబర్17(నినాదం న్యూస్):** రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం మండల పరిధిలోని వర్తమానుకోట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు నాన్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నాలకు 500 రూపాయల బోనస్ ప్రకటించిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికి దక్కింది అని అన్నారు. జనవరి ఒకటో తారీకు నుండి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి ఆవుల సురేష్,డిపిఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

## వాల్మీకి జీవితం ఆదర్శనీయం

### -భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ గారు ఘనంగా నిర్వహించి, వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతంలో రచించి, భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు. వాల్మీకి రచనలు నైతిక పరివర్తనను వెల్లడిస్తుందని, ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుందన్నారు. సాధారణ వ్యక్తి స్థాయి నుంచి మహర్షిగా ఎదిగిన వాల్మీకి జీవితం అందరికీ అదర్శణీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ బోనాల కిషన్, రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, రత్నం, సీసీ ఫసియొద్దిన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక లారీ ఢీకొట్టి వ్యక్తి దుర్మరణం



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బెగ్లూరు గ్రామానికి చెందిన దోమల రమేష్. మరియు ముల్కల లక్ష్మీనారాయణ ఇద్దరు కలిసి పొలం వద్దకు వెళ్దామని తన బైక్ పై వెళ్తుండగా అప్పుడే సూరారం వైపు నుండి కుదురుపల్లి వైపు వెళ్తున్న ఇసుక లారీదానిని లారీ డ్రైవర్ అతివేగంగా నడిపి బైక్ ను ఢీకొట్టగా దోమల రమేష్ లారీ ముందు టైరు కింద పడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బైక్ వెనకాల కూర్చున్న ముల్కల.లక్ష్మీనారాయణ తలకు దెబ్బలు తగలగా మహదేపూర్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు. మృతుని భార్య దోమల.జ్యోతి ఫిర్యాదు మేరకు మహాదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కొనసాగుతున్న 4 వ రోజు అయ్యప్ప స్వాముల కోసం అన్నదానం

### -48 రోజుల పాటు కొనసాగునున్న అన్నదానం



**కోదాడ ( అనంతగిరి), అక్టోబర్ 17(నినాదంన్యూస్ ):** అయ్యప్ప దీక్ష మాల ధరించిన స్వాములకు అనంతగిరి మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్ప సన్నిధానంలో 48 రోజులపాటు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమం గురువారం సైతం కొనసాగింది.. అన్నదాన కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు దాతలుగా కోదాడ పట్టణానికి చెందిన కోదాటి నాగ కుమార్ వారి కుమారుడు హితేష్ స్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, ఐయితన బోయిన వెంకటేశ్వర్లు, గాదం లింగయ్య , అల్ల బోయిన కోటయ్య యాదగిరి పాల్గొన్నారు.

## ఆర్ సి.ఉన్నవారికి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

**చింతపల్లి, అక్టోబర్ 17 నినాదం న్యూస్):**



మండలంలోని వింజ మూరు గ్రామ రెవిన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 24లో ఎస్సీ లకు ప్రభుత్వం ఇనాముగా ఇచ్చిన ఓ ఆర్ సి. పట్టాలను అనుసరించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆ సర్వే నెంబర్ లో ఉన్న రైతులు గురువారం తాసిల్దార్ రమాకాంత్ కు దరఖాస్తు చేసుకున్నారు. రికార్డులు పరిశీలించి చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు. ఆరెకంటి జంగయ్య, ఆరెకంటి విజయకుమార్, ఆరెకంటి వెంకటయ్య, ఆరెకంటి రాములు, అరెకంటి యాదయ్య ఆరెకంటి అంజి, ఆరెకంటి ముత్తయ్య, ఏర్పుల రాజు, ఆరెకంటి రాములు,, ఆరెకంటి భాగ్యమ్మ, ఆరెకంటి నరసింహ,యుగంధర్, ఆరెకంటి కృష్ణ, ఆరెకంటి చంద్రమ్మ పాల్గొన్నారు.

## అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు భూమిపూజ

- పాల్గొన్న రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్ :** గురువారము పట్టణం లోని రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో అర్ధ ఎకరా భూమిలో సుమారు 5 కోట్ల వ్యయం అంచనాతో అడ్వాన్సు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. భావన నిర్మాణం యొక్క ప్లాన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ నాయక్, పరిగి ఎమెల్యే రామ్ మోహన్ రెడ్డి, ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ , ఐటిఐ ప్రిన్సిపాల్ నరేంద్ర బాబు, టిజిఐఐసి సిబంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం131 కుత్బుల్లాపూర్ డివిజన్ చెరుకుపల్లి కాలనీ, ద్వారక నగర్ వివిధ కాలనీలు రోడ్ల మరమ్మత్తు కార్యక్రమాలను జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ డిఈ పాపమ్మా, ఏఈ మల్లారెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ దావూద్ ఆయా ప్రాంతాల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ మహమ్మద్ జాకీర్, సీనియర్ నాయకులు బి కిషోర్ చారి, నార్లకంటి రమేష్ యాదవ్, చెరుకుపల్లి కాలనీ అధ్యక్షులు మీసాల రాములు, జనరల్ సెక్రెటరీ సూరిబాబు, కేకేసి కుత్బుల్లాపూర్ వెండర్స్ జనరల్ సెక్రెటరీ నాగార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సుభాష్ నగర్ టీటీసీఎస్ నుతన కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గౌడ్ ను సుభాష్ నగర్ టిటిసిఎస్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నుతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అంతటి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులకు శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు కర్రెగోని రాజేష్, జె.నంసింహ గౌడ్,ఎం.నాగభూషణం, పద్మజ తదితరులు పాల్గొన్నారు.అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ల కాలనీవాసులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి కాలనీ,బస్తి సమస్యలను ఆయన దృష్టి దృష్టి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన శ్రీశైలం గౌడ్ మాటా ్లడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడతానని వారికి భరోసా ఇచ్చారు.

## అభివృద్ధి పనులపై అధికారులతో మేయర్ సమీక్ష



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు,అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఆయా డివిజన్లలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులు,పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,కావాల్సిన మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆయా డివిజన్లో అత్యవసర పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అభ్యంతరం కాగిపోయిన పనులను తన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,ఆయా విభాగాల అధికారులు,సీనియర్ నాయకులు,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.



వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన రాజేష్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మరియు కల్వ సుజాత, చిగుళ్లపల్లి మంజుల రమేష్ తదితరులు. – వికారాబాద్, నినాదం న్యూస్:

## నూజివీడు సీడ్స్ ఆద్య విత్తనాలతో అధిక దిగుబడులు

- అల్లిపూర్ లో క్షేత్ర ప్రదర్శన




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్:** ధారూర్ మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామం ఆనంద్ గౌడ్ పంట పొలంలో నూజివీడు సీడ్స్ ఆద్య పత్తి విత్తనాలు వేసిన రైతు పంట పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు, ఎక్కువ కాపు కాసి గూడ రాలకుండా త్వరగా కాయలు లావుగా కాసి, తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడి ఇచ్చే విధంగా రైతులకు లాభదాయకంగా పంట ఎగుమతి రావడం ఆద్య పత్తి విత్తనాలతోని సాధ్యమైందని హాధ్యా కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు, వివిధ గ్రామాల రైతుల పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు, ఈకార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ బాల ప్రసాద్, ఎంఓ శ్రీకాంత్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వాసవీ అన్నపూర్ణ సేవలు అభినందనీయం

- అధ్యక్షులు నంగునూరి అశోక్ గుప్తా



**జవహర్ నగర్ అక్టోబర్ 17: ( నినాదం న్యూస్) :** వాసవి అన్నపూర్ణ సేవలు అభినందనీయమని, అన్నదానం గొప్పదానమని శ్రీ వాసవీ అన్నపూర్ణ సేవా సమితి కమిటీ అధ్యక్షుడు నంగునూరి అశోక్ అన్నారు. గురువారం జవహర్ నగర్ కార్పొరేషన్ లోని నోబుల్ స్కూల్ సమీపంలోని అభయాంజనేయస్వామి ఆవరణలో పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి సమక్షంలో నంగునూరి అశోక్ గుప్తా ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గుప్తా మాట్లాడుతూ. పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని, కార్పొరేషన్ లో మరిన్ని సేవలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, రవి, రమేష్, బాలమహేశ్,, వీరేశం, శ్రీధర్, పార్థసారథి, కృష్ణ, మురళి, గౌరిశంకర్, సతీష్, రాజేందర్, కిరణ్, గణేష్, నాగరాజు, రమేష్, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- జిల్లాలో తహసీల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు కేంద్రాల ఏర్పాటు
- డిగ్రీ-2021 నవంబర్ లోపు పూర్తి చేసిన వారు అర్హులు
- ఓటర్ నమోదు తేదీలు 2024 సెప్టెంబర్ 30 నుండి, నవంబర్ 06 తేదీ వరకు
- హవేలీ ఘన్పూర్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఓటు హక్కు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** పట్టభద్రులు, శాసనమండలి ఎన్నికకు ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హవేలీ ఘన్పూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదుపై ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం,ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం సంబంధించి అర్హత కలిగిన జిల్లాలోని తాసిల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. 1.11.2021 కంటే ముందు డిగ్రీ, ఏదేని తత్సమాన అర్హతలు కలిగిన పట్ట భద్రులు, డిగ్రీ మెమో,ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ ,ఓటర్ ఐడి ,పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఈమెయిల్ ఐడి, ఫోన్ నెంబర్ అవసరం ఉంటాయన్నారు. అర్హులైన పట్ట భద్రులు ఫారం 18 తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా ceotelangana.nic.in అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు ఫారాలు ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు. పూరించిన దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయాల్లో అందచేయాలని సూచించారు. నవంబర్ 6వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు కావాలని ఆయన పేర్కొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే ప్రథమ కర్తవ్యం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దాదాపు 61 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, పార్కు సుందరీకరణ, ఓపెన్ జిమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా 10వ వార్డులో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కు సుందరీకరణ, 14వ వార్డులో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ ఏర్పాటు, 15వ వార్డులో 17 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణం, 17వ వార్డులో 24 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, తెల్ల కృష్ణవేణి వినోద్ కుమార్, డప్పు కిరణ్, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ మధు సూధన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీహరి, డిఈ నరేష్, కో-ఆప్షన్స్ సభ్యులు జంగాల వెంకటేష్, సీనియర్ నాయకులు బూర్గుబావి సత్యనారాయణ, భూ లక్ష్మణ్, మధు యాదవ్, గిరి, రఘునాథ్, సుదర్శన్, రమేష్, చింత యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


## సమస్య పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యేకు బస్తీ వాసుల వినతి






**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ 'ఏ' లో స్థానికంగా దుర్వాసనతో గాలి కాలుష్యం కారణంగా స్థానిక ప్రజలు అనారోగ్యాల పాలై ఇబ్బంది పడుతున్నట్లు నవయుగ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ కు వినతి పత్రం అందజేసి విషయాన్ని వివరించారు. శ్రీరాంనగర్ కాలని, పోచమ్మగుడి వెనుక హెచ్.యం.టి. మైదానంలో కెమికల్ కంపెనీల నుండి వచ్చే వేస్టేజ్ ను కాలబెడుతున్నారని దీని కారణంగా దట్టమైన పొగలు వెలువడి గాలిలో కలిసి వ్యాపించడం వలన గాలి కలుషితం అవుతుందన్నారు. ఈ గాలిని పీల్చడం వలన విపరీతమైన జలుబు, దగ్గుతో తాము ఇబ్బంది పడుతున్నామన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. తమ సమస్యను అర్థం చేసుకుని పరిష్కరించాలని బస్తీ వాసులు కోరారు. ఫ్యాక్టరీల నుండి తెచ్చే వ్యర్థాలను తగలబెటుతున్న పోచమ్మగుడి ప్రక్కనుండి ఉన్న మార్గాన్ని మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి పై స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి , సమస్యను పరిష్కరిస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవ యుగ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ జహంగీర్, హుస్సేన్ , ప్రెసిడెంట్ బల్ రామ్ , రాజు , సలీం పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 నినాదం న్యూస్:** గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ముఖ్యఅతిథిలు గా పాల్గొని శ్రీ వాల్మీకి మహర్షి చిత్ర ఫటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ దినం జాతిని గుర్తుంచుకునే రోజు, ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి. ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి అభివృద్ధి అధికారి మల్లేశం, డిపిఆర్ఓ చెన్నమ్మ, గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి , జిల్లా వెనుకబడిన తరగతుల అసిస్టెంట్ అధికారి భీమ్ రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 17:** రామాయణ గ్రంథకర్త, ఆదికవి, మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని ప్రజావాణి గదిలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని కులమతాలకు చెందిన సంప్రదాయాలు, పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ, మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే మహర్షి వాల్మీకి జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించడం జరుగు తోందన్నారు. మహోన్నతమైన రామాయణ గ్రంథాన్ని అందించిన మహాకవి వాల్మీకిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దుర్గుణాలను విడనాడి, సద్గుణాలను అలవర్చుకోవాలని, సమాజ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వాల్మీకి రచించిన రామాయణంలోని ప్రతి ఘట్టం నైతిక, సామాజిక విలువలను ఉపదేశిస్తుందని, కుటుంబ బంధాలు, సుపరిపాలన వంటి అనేకానేక అంశాలను బోధిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఖలీల్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్, వసతి గృహాల వార్డెన్లు రేణుక, మసూద్, మంజుల,కలెక్టరేట్ అధికారులు ఉద్యోగులు, పట్టణ వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆ తర్వాత వాల్మీకి సోదరులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి మందిరం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని వాల్మీకి సోదరులందరికీ స్వయంగా చెప్పడం జరిగింది. మందిరం పరిసర ప్రాంతాలను స్వయంగా వీక్షించి తొందరలోనే మందిరం పనులను కొనసాగిస్తానని తెలిపారు. తీర్థ ప్రసాదములు స్వీకరించి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగేరి హన్మంతు, మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్ నాగరాజు,జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బోయ తిరుమలయ్య, పట్టణ వాల్మీకి సంఘం అధ్యక్షు లు బోయ లక్ష్మణ్, రతంగ్ పాండు రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కే.సుదర్శన్ రెడ్డి, గందె చంద్రకాంత్, ఎంపిటిసి నీరజ్, ప్రతాప్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, కాశీనాథ్, బల రాం, రఘురామయ్య గౌడ్, కన్న జగదీష్, సతీష్ గౌడ్, బోయ రమేష్, వెంకట్ రాజ్, కండక్టర్ వెంకట రాములు, పిఈటి కథలప్ప, సైకిల్ రాములు, చిన్న జట్రం బోయ విష్ణువ ర్ధన్, చంద్రశేఖర్, విజయ్, మహేష్, రవికుమార్, మిస్త్రీ మహే ష్, దేవేందర్, ప్రకాష్, ఆనంద్, అశోక్, అప్పి, హుస్సేన్, కిరణ్, కిషోర్, ఆంజనేయులు, పెద్ద ఎత్తున వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## డీబీయస్ మండల కమిటీ ఎన్నిక



**కొడంగల్ నినాదం :** దళిత బహుజన శ్రామిక యూనియన్ (డిబియస్) కొడంగల్ మండల నూతన కమిటీ ని పట్టణం లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు తెలిపారు. మండల కమిటీ అధ్యక్షుడు గా సౌడు సతీష్, ఉపాధ్యక్షుడు గా ఏర్పుల రాములమ్మ, ప్రధాన కార్యదర్శి గా ఎం వెంకటమ్మ, కార్యదర్శిగా అన్నారం అనంతప్ప, కోషాధికారి గా ఎం.ఇస్సప్ప, సలహాదారు గా కుర్వ పద్మ లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం లింగం సాయిలు మాట్లాడుతూ ఈనెల 27న పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

## ఆలయాలను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అతెళ్లి అనంత్ రెడ్డి



**చేవెళ్ల అక్టోబర్17 (నినాదం న్యూస్) :** దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అతెళ్లి అనంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ గుడిలో విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని ఆయన ఖండించారు. గురువారం చేవెళ్లలో నినాదం న్యూస్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. ముత్యాలమ్మ గుడిలో విధ్వంసం సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ మహానగరంలో దేవాలయాలు, హిందువులపై దాడులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. హిందువులను టార్గెట్ చేస్తూ ఒక వర్గం వారు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మత ఘర్షణలు రేకెత్తి అలజడులు సృష్టించాలని పన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు. ముత్యాలమ్మ గుడి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులెవరు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా హిందువులంతా ఏకం కావాలని కోరారు. హిందూ సమాజాన్ని దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత హిందువులపైనే ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. హింసను ప్రేరేపించే వారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు గౌడ్, బీజేవైఎం జిల్లా సెక్రటరీ ఇంద్రసేనారెడ్డి చేవెళ్ళ మండలం ఉపాధ్యక్షుడు ఈశ్వర్ లింగం,తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో నుంచి కింద పడి యువకుడు మృతి

- మరొకరికి స్వల్ప గాయాలు



**చేవెళ్ల అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** ఆటోలో నుంచి ఎగిరిపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం మర్కల్ గ్రామానికి చెందిన పుట్ట శంకర్ (21) నగరంలోని చేపల వ్యాపారి వద్ద పనిచేస్తున్నాడు. నగరం చుట్టూ జరిగే సంతలలో చేపలు అమ్మేందుకు నిత్యం ఆటోలో వెళ్లేవాడు. గురువారం చేవెళ్ల మార్కెట్లో చేపలు అమ్మేందుకు నగరం నుంచి ఆటోల బయలుదేరారు. ఉదయము సుమారు 10:30 గంటల సమయములో కేసారం గేటు సమీపంలోకి రాగానే ఆటో అదుపుతప్పి ఒకవైపు ఒరగడంతో అందులో నుంచి శంకర్, రాములు రోడ్డుపై పడిపోయారు. శంకర్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాములు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు.

# ప్రైవేట్ ఉద్యోగులకు సంరక్షణ చట్టం తేవాలి

- రిటైర్మెంట్ ఉద్యోగులకు బెనిఫిట్స్ అందివ్వాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం సంరక్షక చట్టం తేవాలని కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఆయన ప్రచార%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత తరుణంలో రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో ప్రైవేటు కళాశాలలు నిరవధిక బందును కొనసాగిస్తున్నాయని అన్నారు. రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం ఒకేసారి కాకుండా విడతల వారీగా మంజూరు చేస్తే ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు ఉపాధ్యాయులు బాగుపడతాయని అన్నారు. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉన్నత చదువులు చదవడం కోసం రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని దానిని ప్రతి ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలో చదువుకునే వ్యక్తుల సంఖ్య ఎక్కువగా ఉండాలని ఒక దేశాన్ని నాశనం చేయాలంటే మిసైల్ లో అవసరం లేదని కేవలం చదువులేని పిల్లలు ఉంటే సరిపోతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం రియంబర్స్మెంట్ను విడుదల వారీగా మంజూరు చేస్తే విద్యావ్యవస్థలు బాగుపడతాయని అన్నారు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు ప్రభుత్వం సరైన బెనిఫిట్స్ ఇవ్వడం లేదని దాంతో వారు తీవ్రమైనటువంటి ఆవేదనతో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఒక ఉద్యోగి ఎప్పుడు రిటైర్మెంట్ అవుతుందో ముందే తెలుస్తుంది కావున ఆ ఉద్యోగికి సంబంధించిన అన్ని రకాల బెనిఫిట్స్ రిటైర్మెంట్ రోజు ఇస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని అన్నారు.

**ప్రైవేటు ఉద్యోగుల సంరక్షణ చట్టం తేవాలి..**

అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు లభించవని ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డు, 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తే ప్రైవేటు ఉద్యోగులు సైతం ధీమా గా పని చేసుకుంటారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల సంరక్షణ చట్టం ఏర్పాటు చేసేలా తన గొంతు ఉంటుందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ఉద్యోగస్తుల సమస్యలతో పాటు ప్రైవేటు ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా కృషి చేసిన విషయం రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులకు విధితమేనని అన్నారు. కరోనా సమయంలో ప్రైవేటు ఉద్యోగస్తులకు 25 కిలోల బియ్యాన్ని, 2000 రూపాయల నగదును ప్రభుత్వం ద్వారా అందించిన విషయం ఆయన గుర్తు చేశారు. తాను పోటీ చేస్తున్నది ప్రైవేటు ఉద్యోగస్తుల సంక్షేమం కోసం ఉద్యోగస్తుల రిటైర్మెంట్ ఉద్యోగస్తుల బెనిఫిట్స్ కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తో పాటు అధ్యాపకులు తులసీదాస్ వాసుదేవరావు మురళి పున్నం చందర్ పాడి జైపాల్ రెడ్డి వెంకటరమణ డాక్టర్ వి స్వరూప రాణి, విజేందర్ రెడ్డి వనమాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచానికి రామాయణాన్ని వరంగా అందించిన మహర్షి వాల్మీకి

- జిల్లా కలెక్టర్ బీ సత్య ప్రసాద్



**జగిత్యాల, అక్టోబర్ 17(నినాదం న్యూస్):** మహర్షి వాల్మీకి తన కవిత్వం ద్వారా సామరస్యం, ప్రేమ, త్యాగం, అభివృద్ధి ఆధారిత పాలనను ప్రపంచ వ్యాప్తంగా చాటుతూ అందరి అభిమానాన్ని చూరగొన్నారని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్యాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. రామ కావ్యం వెలుగులో మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుటంటూ అందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు' తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, పి, రాంబాబు, గౌతమ్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంతరావు, ఆర్డిఓ మధుసూదన్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ ఆధ్వర్యంలో మొదలైన పత్తి కొనుగోలు కేంద్రాలు


- జమ్మికుంటలో ఏర్పాటు చేసిన ఏడు పత్తి కొనుగోలు కేంద్రాలు



**జమ్మికుంట, అక్టోబర్ 17 ( నినాదం న్యూస్) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీసీఐ ఆధ్వర్యంలో ఏడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షాల మల్లేశం తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వైభవ్ కాటన్, వజ్రకల్ప కాటన్,లక్ష్మి కాటన్,నరసింహ కాటన్,సరిత కాటన్,రాజశ్రీ కాటన్, సీతా రామ కాటన్ మిల్లులలో రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మకాలు చేసుకోవచ్చని పైన తెలిపిన కొనుగోలు కేంద్రాలలో భారతీయ పత్తి సంస్థ, వరంగల్ - శాఖ వారి ద్వారా పత్తి కొనుగోళ్ల కోసం కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఇన్స్టాలేషన్ చేయబడిందని తెలిపారు... రైతులు పండించిన పత్తి ని అమ్ముకునేందుకు రైతులు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్,పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ తో అనుసంధానం చేసుకున్న బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్. తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని తెలిపారు. పత్తిని ఆరపెట్టుకొని తేమ శాతం 8 నుండి 12% వరకు వుండే విధంగా పత్తి ని తీసుకొని వచ్చి సీసీఐ వారికి అమ్ముకోవాలని అన్నారు.. సీసీఐ మద్దతు ధర 7,521నుండి 7,720వరకు ఉందని రైతులు దళారులను నమ్మి మోస పోకుండా మార్కెట్ కు వచ్చి మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులకు పిలుపినిచ్చారు..

## పట్టభద్రుల గొంతుకనవుతా

- చింతకుంటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ప్రచారం



**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం న్యూస్) :** నిరుద్యోగులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్త పల్లి మండలం చింతకుంట సాంఘిక సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకా శాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు.

## అల్ప జీవులపై అధికారుల ఆధిపత్యధోరణి తగదు


- పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్న వ్యవసాయ శాఖ
- అరకొర జీతంతో అష్ట కష్టాలు పడుతున్న కాంట్రాక్ట్ ఏఈఓ



**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలో ఉన్నతా ధికారులకు ఏఈఓ లకు మధ్యన చిలికి చిలికి పెద్ద గాలి వాన లా ముదురుతుంది. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలలో డిజిటల్ అగ్రి మిషన్ లో భాగంగా ఆయా రాష్ట్రాలలో సాగులో ఉన్న భూమిలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ప్రతి ఒక గుంట భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఫోటోలు తీయడం ద్వారా ఆయా పంటల వివరాలను డిజిటలైజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించి తదనుగుణంగా ఈ సర్వే చేపట్టుటలో పాటించాల్సిన విధివిధానాలను, మార్గదర్శకాలను రూపొందించి ఈ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అంతే కాకుండా దేశవ్యాప్తంగా 2.5 లక్షల మంది నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ పెంపొందించి వారికి తాత్కాలిక ఉపాధి కల్పన చూపించాలనే సదుద్దేశంతో ప్రతి 1,000 ఎకరాలకు ఒకరి చొప్పున లోకల్ యూత్ కృషి సఖి ల పేర్లతో తాత్కాలిక ప్రాతిపదికన నిరుద్యోగ యువత ను అపాయింట్ చేసి వారి ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి గుంట భూమిని 100% అక్యురసి తో సర్వే చేపించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ డిజిటల్ పంట సర్వే మార్గదర్శకాలకు రూపొందించింది. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ తదితర 11 రాష్ట్రాలన్నీ కూడా క్షేత్రస్థాయిలో ప్రతి 1,000 ఎకరాలకు ఒక నిరుద్యోగ యువతను తాత్కాలిక ప్రాతిపదిక నియమించుకొని వారితో క్షేత్రస్థాయిలో పంటల సర్వేను పకడ్బందీగా చేపిస్తున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం యొక్క మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సాగులో ఉన్న ఒక కోటి 50 లక్షల ఎకరాల సాగు భూములను సర్వే చేపించడానికి సుమారుగా 15,000 మంది సిబ్బంది అవసరం అవుతారు. కానీ రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ శాఖలో అందుబాటులో ఉన్న కేవలం 2,600 మంది ఏఈఓ లతోనే సుమారుగా 15,000 మంది చేయాల్సిన పనిని చేపించాలనే ప్రయత్నాలు చేయడం వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు మధ్యన తీవ్రమైన అఘాతాన్ని సృష్టిస్తుంది. 8 నుండి 10 మంది చేయాల్సిన పనిని కేవలం ఒక్క ఏఈఓ తోనే చేయించాలని చూడటం వల్ల ఏఈఓ ల పై తీవ్రమైన శారీరక, మానసిక ఇబ్బందులను కలిగిస్తుందని ఏఈవోలు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జిఓ కార్యదర్శి సంగం లక్ష్మణరావు, ఏఈఓ జేఏసీ అధ్యక్షులు చందా రాకేష్ పటేల్, కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్,కో కన్వీనర్ స్వర్ణలత మరియు జిల్లా అన్ని క్లస్టర్లకు సంబంధించిన ఏఈవోలు పాల్గొన్నారు.

## వామ్మో.. జమ్మికుంటలో దొంగలు బాబోయ్ దొంగలు

- యూపీ ముఠా చేతివాటం.. పలువురి సెల్ ఫోనులు మాయం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ వరగంటి రవి




**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట లో దొంగలు చెలరేగిపోతున్నారు. మంగళవారం వచ్చిందంటే ప్రజలు బయటకు వెళ్లడానికి భయపడుతున్నారు. ప్రతి మంగళవారం జమ్మికుంట పట్టణంలో వార సంత నిర్వహిస్తారు. ఈ వార సంత కు పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్క గ్రామాల నుండి మండలాల నుండి ప్రజలు వివిధ పనులను నిమిత్తం ఇక్కడికి రావడం జరుగుతుంది. ఇదే అదనుగా భావించిన కొంతమంది అంతర్రాష్ట్ర దొంగలు వారి చేతివాటాన్ని ప్రదర్శించి ప్రజల నుండి విలువైన సెల్ఫోన్ల ను దొంగలిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో సుమారు పది నుండి 15 సెల్ ఫోన్లను దొంగలు దొంగిలించి నట్లుగా సమాచారం.? సెల్ఫోన్ పోవడంతో విలువైన సమాచారంతోపాటు వారి బ్యాంకు ఖాతాలో ఫోన్ లో లింక్ అయి ఉండడం తో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం శూన్యం. జమ్మికుంట పట్టణానికి రైల్వే స్టేషన్ సౌకర్యం ఉండడంతో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన గుర్తుతెలియని వ్యక్తులు జమ్మికుంట లో రైలు దిగి జనంలో కలిసిపోయి అందిన కాడికి దోచుకొని వెళ్ళిపోతున్నారు. లక్షల రూపాయల విలువైన సెల్ ఫోన్లు పోయినప్పటికీ అవి దొరుకుతాయి అన్న ఆశ మాత్రం ప్రజలకు లేకుండా పోతుంది. పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నప్పటికీ దొంగతనాలు మాత్రం ఆగడం లేదు. పట్టణంలో ఉన్న సీసీ కెమెరాలు సక్రమంగా పని చేయకపోవడంతో దొంగల ఆచూకీ కనిపెట్టడం పోలీస్ సిబ్బందికి కష్టంగా మారుతుంది. లక్షల రూపాయల విలువైన సెల్ఫోన్లు దొంగతనానికి గురైనప్పటికీ కొంతమంది స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నారు మరి కొంతమంది ఫిర్యాదు చేసిన ఫలితం లేదని సైలెంట్ గా ఉండిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంగళవారం సొంత రోజు ప్రజలను అప్రమత్తం చేస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక పోలీసుల దే అని పట్టణ ప్రజలు అంటున్నారు. ఈ విషయంపై పట్టణ సీఐ వరగంటి రవి ని వివరణ కోరగా, సెల్ ఫోన్లు పోతున్నాయని వస్తున్న సమాచారం వాస్తవమే అని అప్పటికీ ఐడి పార్టీ పోలీసులతోపాటు బ్లూ కోర్ట్ పోలీసులు కూడా నిరంతరం గస్తీ తిరుగుతున్నారని అంత రాష్ట్రానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని త్వరలోనే వారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## రవీందర్ సింగ్ గెలుపునకై కొండగట్టుకు పాదయాత్ర

- శాతవాహన జేఏసీ చైర్మన్ వ్యవస్థాపకులు చెన్నమల్ల చైతన్య



**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం న్యూస్ ) :** జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుడు సర్దార్ రవీందర్ సింగ్ గెలువాలని కరీంనగర్ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి కొండగట్టు అంజనేయ స్వామి వారి ఆలయం వరకు శాతవాహన స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ, ఉస్మానియా, కాకతీయ, యూనివర్సిటీల 200 మంది విద్యార్థులు దాదాపుగా 40 కిలోమీటర్ల పాదయాత్రను చేపట్టబోతున్నాం.శాతవాహన జేఏసీ చైర్మన్ వ్యవస్థాపకులు చెన్నమల్ల చైతన్య కరీంనగర్ నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాతవాహన జేఏసీ చైర్మన్ వ్యవస్థాపకులు చెన్నమల్ల చైతన్య గారు మాట్లాడుతూ,ఆనాడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం కొరకు సబ్బండవర్గాలం ఏకమై పాదయాత్రలు చేపట్టినం, అటుకులు బుక్కినం, అంబలి తాగినం, కట్టలేరుకున్నం, రాళ్ళను పేర్చుకున్నం బియ్యం కడుక్కున్నం, అందుకొని రోడ్లపైనే తిన్నం ఎండకు ఎండినం, వానకు తడిసినం, చలికి వనికినం అలాంటి గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్న విద్యార్థులం మాతోపాటు మాలో ఒకడిగా తెలంగాణ ఉద్యమానికి కరీంనగర్ నగరంలో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన ఉద్యమకారుడు విద్యావంతుడు, న్యాయవాది సర్దార్ రవీందర్ సింగ్ కు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పార్టీ ప్రకటించాలని పార్టీ ప్రకటించిన తరువాత వారిని ఈ నాలుగు జిల్లాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులు, పట్టభద్రులు వారిని భుజాన ఎత్తుకుని గెలిపించుకుంటాం అని వారు అన్నారు.సర్దార్ రవీందర్ సింగ్ గెలుపుకొసం తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా ఇష్టపడ్డామో అదేవిధంగా ఇప్పుడు ఈ నాలుగు జిల్లాలలో ఉన్నటువంటి విద్యార్థులము నిరుద్యోగులము పట్టభద్రులము కాలుకుబట్ట కట్టుకొని తిరిగి ప్రచారం చేసి గెలిపించుంటాం అని వారు అన్నారు.కలియుగ దైవమైన వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు కొండగట్టు అంజన్న దీవెనలు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అండదండలు సర్దార్ రవీందర్ సింగ్ కు ఉండాలని శనివారం రోజున ఉదయం 8గంటలకు కరీంనగర్ నగరంలోని మార్కెట్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి కొండగట్టు అంజన్న ఆలయం వరకు నాలుగు యూనివర్సిటీల 200మంది విద్యార్థులు శాతవాహన స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టబోతున్నాం.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీల జేఏసీ నాయకులు అరుణ్ కుమార్, సత్యనారాయణ, రాము యాదవ్, నైతే మహేష్, బండ అశోక్, భారతం అఖిల్, బోడ కుంటి రమేష్, గడ్డమీద రాజశేఖర్, సాయినాయక్, తాళ్ల రాకేష్, ములకల విజయ్, శివ పవన్, సుధీర్, వంశీ, అనిల్, శ్రీకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**జగిత్యాల, అక్టోబర్ 17(నినాదం న్యూస్):** భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 15 వరకు కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన కోసం జిల్లా పరిధిలో ఉన్న అర్హులైన వారందరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఆర్థిక భరోసా ఇస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమానికి సంబంధించి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్,బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల బ్రాంచీలు తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఖచ్చితంగా శిబిరాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికే అన్ని బ్యాంకుల కార్యక్రమానికి సంబంధించి కార్యచరణ రూపొందించామని అమలు పరచడానికై తగు ప్రణాళిక సిద్ధం చేసినట్లుగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ తెలిపారు.

## సదాశయ ఫౌండేషన్ సభ్యులకు దక్కిన అరుదైన గౌరవం

- నేత్ర దానంపై అవగాహన కల్పించడంపై ప్రశంసా పత్రాలు
- జమ్మికుంట నుండి తరలిన సదాశయ ఫౌండేషన్ సభ్యులు



**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 50,000(50%ని%) , కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు చేసి రికార్డు సాధించిన సందర్భంగా జరిపిన వేడుకలకు ,సదాశయ ఫౌండేషన్ కు ఆహ్వానం పంపగా,వారి పిలుపు మేరకు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లోని ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి ఓదెల, జమ్మికుంట, గోదావరిఖని,హన్మకొండ, కమాన్పూర్,అబ్బిడిపల్లి,కన్నాల ప్రతినిధులు హాజరు కావడం జరిగిందని సదాశాయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలు 50కె జరగడానికి సహకారం అందించిన వివిధ ప్రాంతాల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు, ఆహ్వానించగానే సుదూర ప్రాంతాల నుండి వచ్చి జయప్రదం చేసిన వారందరికి చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరరావు,ఐ బ్యాంక్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సునీత,దాస్ నెట్ వర్క్ డైరెక్టర్ డాక్టర్ సుజాత అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె.యస్ వాసు , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి , లయన్స్ క్లబ్ కమాన్ పూర్ ప్రధాన కార్యదర్శి శంకర్,ప్రతినిధులు పృథ్విరాజ్ జి.వెంకటేశ్వర్లు, ఎం. జగదీశ్వర్,వేణు, సంతోష్, శంకర్, చంద్రశేఖర్ అబ్బిడిపల్లి మాజీ సర్పంచ్ ఒజ్జ కోమల శ్రీనివాస్ లను చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి నాగేశ్వరరావు గారు ప్రశంసా పత్రంతో సత్కరించి అభినందించారు


## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి



**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి, సీనియర్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకానొక సమయంలో 12 సంవత్సరాల పాటు వర్షాలు కురియక తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ఆ సమయంలో రత్నాకరుడు భార్యాబిడ్డలను పోషించుకోవడానికి అడవి మార్గంలో ప్రయాణించే వారిని అటకాయించి దారికాచి దోచుకునేవాడు. ఒకసారి నారద మహర్షి అదే మార్గంలో ప్రయాణిస్తు తారస పడ్డాడు. అదే సమయంలో నారాధుడు రత్నాకారునితో నీవు చేసే పాపములో నీ భార్య పిల్లలు కూడా పాపం చుట్టుకుంటుందండంతో నారదుడు రత్నాకరునికి నీ పాపం పోయే ఉపాయం చెబుతాను విను అంటూ రామ నామాన్ని జపిస్తూ తపస్సు చేసుకోమంటాడు. బోయవానికి 'రామ' నామం పలకడానికి నోరు తిరగక 'మరా' 'మరా' అనడం మొదలు పెడతూ.. వేగంగా 'మరా మరా' అని పలికితే అదే రామ నామ తారక మంత్రంగా మారింది. ఇలా ఎన్నో సంవత్సరాలు గడిచిపోయాయి. బోయవాడు ప్రాపంచిక స్పృహ లేకుండా అలాగే తపస్సులో మునిగిపోయాడు. కొంత కాలానికి అతని చుట్టూ చీమలు పుట్టలు పెట్టేశాయి. పూర్తిగా పుట్టలో మునిగిపోయిన రత్నాకరుని వెతుక్కుంటూ అతని బంధువులు వచ్చేసరికి పుట్ట మధ్యలో కనిపించాడు. పుట్టను సంస్కృతంలో వల్మీకం అంటారని, నుంచి బయటపడ్డ రత్నాకరుడు ఆనాటి నుంచి వాల్మీకి మహర్షిగా మారాడు. అక్షర జ్ఞానం లేని రత్నాకరుడు సంస్కృతంలో రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు. పేదరికంలో ఉన్నప్పుడు చేసిన తప్పులను తెలుసుకొని సన్మార్గంలో నడిచిన మొహాన్నతమైన వ్యక్తి వాల్మీకి అని వారు గుర్తు చేసారు. ఇప్పుడు ఉన్న సమాజంలో ధర్మం, న్యాయం, మంచి, చేదు వంటివి గ్రహించడం లేదని, తప్పును గుర్తించి సన్మార్గంలో నడిస్తే వారి జీవితానికి సార్ధకం అవుతుందని, దొంగ నుండి పవిత్ర గ్రంధం అయిన రామాయణాన్ని రచించించిన మహొన్నత వ్యక్తిగా మారాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్లు బొంగొని వీరన్న, బచ్చు శివ శంకర్, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధ సదానందం, పిట్టల శ్వేతా రమేష్, మొలుగూరి దిలీప్ లతో పాటు మున్సిపల్ ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నౌక్రీ దో, నషా నహీ ప్రచారంలో ఎన్ఎస్యూఐ నాయకులు

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆదేశాలతో ఢిల్లీకి వెళ్లిన స్థానిక నేతలు





**జమ్మికుంట, అక్టోబర్ 17 ( నినాదం న్యూస్) :** యువతలో మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని పరిష్కరించడానికి ఇండియన్ యూత్ కాంగ్రెస్ 'నౌక్రీ దో, నషా నహీ' పేరుతో ప్రచారాన్ని ఢిల్లీ లో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పిలుపుమేరకు జమ్మికుంట పట్టణం నుండి ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గోన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయని ఉద్యోగ వాగ్దానాలను విమర్శిస్తూ గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం యువకులను విద్యార్థులను మోసం చేస్తు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి పది సంవత్సరాలు గడిచిన కోటి ఉద్యోగాలు ఇవ్వలేదని,10 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం 20 కోట్ల ఉద్యోగాలు యువతకు బాకీ ఉందని, అసమర్ధ బీజేపీ ప్రభుత్వం రెండు కోట్ల మంది విద్యార్థులకు ఈ పది సంవత్సరాలలో పేపర్ లీకులతో, విద్యార్థి జీవితాలను నాశనము చేయడమే కాకా దేశంలో యువకులకు నిరుద్యోగులకు మాదకద్రవ్యాల ను అందుబాటులోకి తీసుకువచ్చి వారి జీవితాలను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు..భారతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశంలోని యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి 'నౌక్రీ దో, నషా నహీ' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించిందని తెలిపారు.. దేశంలో మారకద్రవ్యాల వినియోగం ఇదేవిధంగా కొనసాగినట్లయితే ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి తను పిలువగానే పెద్ద సంఖ్యలో హాజరైన ఎన్ఎస్యుఐ నాయకులకు యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, మాజీ అధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్, ఉమ్మడి సందీప్, అభిజిత్ యాదవ్, ఆదర్శ్, ప్రవీణ్, ముజ్జు, పవన్, సంతోష్, సతీష్, వినయ్ పటేల్, సద్దాం, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు..



## బిర్యానీ ఆకుతో.. బేఫికర్

బిర్యానీ ఆకు మంచి మసాలా మాత్రమే కాదు.. మంచి ఔషధం కూడా! వంటలకు ప్రత్యేక రుచిని తెచ్చే ఈ ఆకు.. ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. బిర్యానీ ఆకులు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆహారాన్ని త్వరగా జీర్ణంచేసే ఎంజైమ్‌లను పెంచుతాయి. దాంతో అజీర్తి, మలబద్ధకం దరి చేరవు. మూత్ర సంబంధ సమస్యలు, కిడ్నీలో రాళ్లను దూరం చేస్తాయి. బిర్యానీ ఆకుల్లో ఫైటో కెమికల్స్ అధిక మోతాదులో ఉంటాయి. ఇవి షుగర్‌ను కంట్రోల్ చేస్తాయి. వీటిని తీసుకుంటే టైప్-2 డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన బిర్యానీ ఆకులు.. ఎముకల్లో నొప్పి, వాపును తగ్గిస్తాయి కూడా. బిర్యానీ ఆకుల్లో యాంటి క్యాన్సర్ గుణాలు అధికం. ఇవి శరీరంలో క్యాన్సర్ కణాలను తగ్గిస్తాయి. వీటిలో పుష్కలంగా లభించే యాంటి ఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్.. ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. శరీరంలో హానికర ట్యాక్సిన్‌లనూ తొలగిస్తాయి. బిర్యానీ ఆకుల్లో విటమిన్‌లు, ఖనిజాలు ఎక్కువగా లభిస్తాయి. వీటిలోని విటమిన్ సి, విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్.. రక్తంలో కొలెస్ట్రాల్, యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకులు రెగ్యులర్‌గా తీసుకుంటే.. ఇన్‌ఫెక్షన్ల బారినుంచి బయట పడవచ్చు. వీటిలోని ఔషధ గుణాలు.. శ్లేష్మాన్ని తగ్గిస్తాయి. శ్వాస వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.


## సర్వైకల్ క్యాన్సర్ చికిత్సలో మరో ముందడుగు



మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ సర్వసాధారణంగా మారుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. రొమ్ము క్యాన్సర్ తర్వాత, ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో అత్యధిక సంఖ్యలో గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతుయి. మరణాల పరంగా రొమ్ము క్యాన్సర్ కంటే గర్భాశయ క్యాన్సర్ చాలా ప్రమాదకరమైనది. ఈ క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళల మరణాల సంఖ్య ఏటా పెరుగుతోంది. ఏటా దాదాపు 4 లక్షల మంది మహిళలు ఈ క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. గర్భాశయ క్యాన్సర్ కేసుల్లో చాలా వరకు చివరి దశలో అభివృద్ధి చెందుతాయి. ఇది చికిత్సను కష్టతరం చేస్తుంది. దీంతో మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా పరిశోధకుల రీసెర్చ్ ఈ వ్యాధి చికిత్సలో గొప్ప విజయాన్ని సాధించారు. ఈ చికిత్సతో సర్వైకల్ క్యాన్సర్ మరణాలను 40 శాతం తగ్గించవచ్చని అంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ప్రతి సంవత్సరం 6,60,00 కొత్త గర్భాశయ క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. ఈ క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళల్లో సగానికి పైగా మరణిస్తున్నారు. దీని బారిన పడిన స్త్రీలలో చాలా మంది దాదాపు 50 సంవత్సరాల వయస్సు గలవారు ఉంటున్నారు. 30 నుండి 40 శాతం కేసులలో ఈ క్యాన్సర్ నయమైన తర్వాత మళ్లీ తిరిగి వస్తుంది. రెండో సారి తిరగబెట్టినప్పుడు ఇది మరింత ప్రాణాంతకంగా మారి మరణానికి కారణమవుతుంది. గర్భాశయ క్యాన్సర్‌లో మరణాల సంఖ్య పెరగడానికి కారణం ఆలస్యంగా గుర్తించడమే. చాలామంది మహిళలు నాల్గవ దశలో ఈ క్యాన్సర్‌ను గుర్తిస్తున్నారు. కానీ ఇప్పుడు శాస్త్రవేత్తలు ఆధునాతన చికిత్సను కనుగొన్నారు. దీని ద్వారా క్యాన్సర్‌ను తొలినాళ్లలోనే గుర్తించి, చికిత్స చేసేందుకు సాధ్యమవుతుంది. తద్వారా మరణ ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

**ఈ కొత్త టెక్నాలజీతో సర్వైకల్ క్యాన్సర్ చికిత్స...**

పెరుగుతున్న గర్భాశయ క్యాన్సర్ కేసుల దృష్ట్యా.. వైద్యులు మెరుగైన చికిత్సను కనుగొనడానికి ప్రయత్నిస్తున్నారు. సంవత్సరాలుగా దానిపై అధ్యయనాలు చేస్తున్నారు. ఇటీవల వైద్యులు దాని చికిత్సలో సానుకూల ఫలితాలను పొందారు. ఈ పరిశోధనకు UK, మెక్సికో, భారత్, ఇటలీ, బ్రెజిల్‌లతో సహా 10 సంవత్సరాలకు పైగా ఈ క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళలను తీసుకున్నారు. ఈ చికిత్సలో కెమోరేడియేషన్‌కు ముందు కీమోథెరపీని చిన్న సెషన్‌లు ఇచ్చారు. యూనివర్సిటీ కాలేజ్ లండన్ నేతృత్వంలోని ఈ పరిశోధన మూడవ, నాల్గవ దశ క్యాన్సర్ చికిత్సలో చాలా మంచి ఫలితాలను చూపించింది. ఫలితంగా ఈ వ్యాధి నుండి మరణించే ప్రమాదాన్ని 40 శాతం తగ్గించవచ్చని తేలింది. పైగా ఈ క్యాన్సర్ మళ్లీ వచ్చే ప్రమాదం 35 శాతం తగ్గింది కూడా. మహిళలపై నిర్వహించిన ఈ పరిశోధన ఫేజ్ 3 ట్రయల్‌లో విజయవంతమైనట్లు పరిశోధకులు తెలిపారు. ఈ కొత్త చికిత్స విధానంపై పెద్ద ఎత్తున పరిశోధన చేయనప్పటికీ, ఈ పరిశోధన ఫలితాలు గర్భాశయ క్యాన్సర్ చికిత్సలో గొప్ప విజయంగా భావిస్తున్నారు




**గర్భాశయ క్యాన్సర్ ఎందుకు వస్తుంది?...**

ఒకటి కంటే ఎక్కువ భాగస్వాములతో సంబంధాలను కలిగి ఉండటం ధూమపానం గర్భనిరోధక మాత్రలు అధికంగా తీసుకోవడం కలిగి ఉండటం గర్భాశయ క్యాన్సర్‌ను ఎలా నివారించాలి

**ధూమపానం మానుకోవాలి..**

ఒకటి కంటే ఎక్కువ భాగస్వాములతో సంబంధాలు ఏర్పరచుకోకుండా ఉండటం చిన్నవయసులోనే శారీరక సంబంధాలు పెట్టుకోకపోవడం మంచిది గర్భనిరోధక మాత్రలు ఎక్కువగా తీసుకోకూడదు. సర్వైకల్ క్యాన్సర్‌ను పరీక్షించడానికి ఎప్పటికప్పుడు పాప్ స్మియర్ పరీక్ష చేయించుకోవాలి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడానికి టీకాలు వేయించుకోవాలి

## జలుబు, దగ్గుతో రోజంతా నీరసంగా అనిపిస్తుందా...?



గత కొన్ని రోజులుగా వరుసగా వర్షాలు పడుతున్నాయి. అటువంటి పరిస్థితిలో వాతావరణం చల్లగా ఉంటుంది. దీంతో చాలా మంది గొంతు నొప్పి, తేలికపాటి దగ్గు, అలసట, శరీర నొప్పులతో బాధపడుతున్నారు. కొంతమందికి తేలికపాటి జ్వరం, తీవ్రమైన దగ్గు కూడా కనిపిస్తుంది. అయితే దీనికి కారణం ఏమిటి? మారుతున్న వాతావరణం వల్ల ఆరోగ్యం ఎందుకు క్షీణిస్తోంది? దీని గురించి నిపుణుల మాటల్లో తెలుసుకుందాం.. మారుతున్న వాతావరణంలో ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. దీని గురించి అస్సలు అజాగ్రత్తగా ఉండకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే మారుతున్న వాతావరణంతో ఈ సమస్యలన్నీ సర్వసాధారణం. ఉదయం తీవ్రమైన వేడి ఉంటే, సాయంత్రం నాటికి మేఘాలు కమ్ముకుని వర్షం పడుతుంది. దీంతో చలి అనుభూతి కలుగుతుంది. ఇలా ఉష్ణోగ్రతలో వేగవంతమైన మార్పు శరీరంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. ఆర్ఎంఎల్ హాస్పిటల్ మెడిసిన్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి మాట్లాడుతూ..

ఉష్ణోగ్రతలు వేగంగా మారే సమయంలో వ్యాధి నిరోధక బలహీనంగా ఉన్నవాళ్లు ఈ వాతావరణ మార్పును తట్టుకోలేరని చెప్పారు. రోగనిరోధక శక్తి బలహీనంగా మారితే జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పి వంటి సమస్యలు దాడి చేస్తాయి. దీంతో పాటు కొందరిలో దగ్గు పెరిగి, గొంతు సంబంధిత సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఈ సమస్యలన్నీ దీపావళి వరకు ప్రజలను ఇబ్బంది పెడతాయి. అందువల్ల, ఈ సమయంలో మీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీ రోగనిరోధక శక్తిని ఆరోగ్యంగా ఉంచుకుంటే తద్వారా మారుతున్న వాతావరణం మిమ్మల్ని అనారోగ్యానికి గురిచేయదు.

## అవని

## మెగ్నీషియం... మెగా ప్రయోజనం!



మారుతున్న జీవనశైలి.. మనిషిని మంచాన పడేస్తున్నది. అవసరమైన పోషకాలు లేక.. శరీరం రోగాల పుట్టగా మారుతున్నది. చీటికీమాటికీ ఇన్ఫెక్షన్ల బారిన పడుతున్నది. ముఖ్యంగా, 'మెగ్నీషియం' లోపంతో నవతరం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నది. రోజువారీ జీవితంలో కీలకపాత్ర పోషించే మెగ్నీషియం.. మనిషి శరీరంలో జరిగే సుమారు 300 రకాల రసాయనిక చర్యల్లో కీలకపాత్ర పోషిస్తుంది. అలాంటి మెగ్నీషియం లోపిస్తే.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ లెక్కల ప్రకారం.. ప్రతిరోజూ పురుషులకు 400 మి.గ్రా., మహిళలకు 300 మి.గ్రా. మెగ్నీషియం అవసరమవుతుంది. రోజువారీగా తీసుకునే ఆహారం ద్వారా ఇది శరీరానికి అందుతుంది. అయితే, శరీరానికి తగినంత మెగ్నీషియం అందకపోతే.. మనిషిలో అనేక లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ముందుగానే గుర్తించి, వైద్యుణ్ని సంప్రదిస్తే మంచిది. శరీరంలో మెగ్నీషియం తగినంత పరిమాణంలో ఉంటేనే.. హృదయ స్పందనలు సక్రమంగా సాగుతాయి. లేకుంటే.. హార్ట్‌రేట్ రూటు మారుతుంది. గుండె దడగా అనిపిస్తుంది. ఊపిరి పీల్చుకోవడంలోనూ ఇబ్బంది కలుగుతుంది. వికారంగా అనిపించినా, ఆకలి లేకపోయినా.. మీ శరీరంలో మెగ్నీషియం లోపం ఉన్నట్టే! జీర్ణాశయం సజావుగా పనిచేయడంలోనూ మెగ్నీషియం పాత్ర ఉంటుంది. శరీరంలో మెగ్నీషియం తగ్గితే.. జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో తగినంత మెగ్నీషియం లేకుంటే.. కంటి సమస్యలూ చుట్టుముడతాయి. కళ్ల మంట, కళ్ల నుంచి నీరుకారడం లాంటి సమస్యలు కనిపిస్తాయి. కండరాల ఆరోగ్యం, పనితీరులో మెగ్నీషియం కీలకంగా వ్యవహరిస్తుంది. ఇది శరీరంలో తగినంతగా లేకపోతే తీవ్రమైన కండరాల నొప్పి, తిమ్మిరి వేధిస్తాయి. మెగ్నీషియం లోపం.. మనిషికి నిద్రను దూరం చేస్తుంది. నిద్రలేమితో పాటు తలనొప్పి, చికాకు ఇబ్బంది పెడుతాయి. ఎముకలు, నరాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, వాటి పనితీరు బాగుండాలన్నా.. కావాల్సినంత మెగ్నీషియం ఉండాల్సిందే! కాల్షియం కూడా చాలా అవసరం. ఈ ఖనిజాలలో అసమతుల్యత కండరాల తిమ్మిరి, కండరాల నొప్పికి కారణమవుతుంది. కాల్షియం, మెగ్నీషియం రెండిటినీ సమతుల్యంగా ఉంచుకోవడం చాలా అవసరం.

**ఆహారంతో అందిద్దాం..**

మెగ్నీషియం లోపం ఉన్నవారు రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. గుమ్మడి గింజలు, పాలకూర, బచ్చలికూర, అరటిపండ్లు, నల్ల జీలకర్ర, పల్లీలు, బ్రౌన్ రైస్, సాల్మన్ చేపల్లో మెగ్నీషియం ఎక్కువగా దొరుకుతుంది. జీడిపప్పు, బాదంపప్పు, అవకాడో, నట్స్, బ్రౌన్ రైస్, తృణధాన్యాలు, బీన్స్, పప్పు దినుసులు, పచ్చి బఠానీలు, శనగలు, పాలు, పెరుగు, సోయా ఉత్పత్తుల్లోనూ మెగ్నీషియం లభ్యమవుతుంది. బెర్రీలు, అంజీర్, బ్రకోలీ, క్యాబేజీ, మొలకలలోనూ మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ఇక శరీరంలో మెగ్నీషియం తక్షణమే ఉత్పత్తి కావాలంటే.. ఒక కప్పు కాఫీ తాగడమో.. ఒక డార్క్ చాక్లెట్ తినడమో చేయాలి.

## మార్కెట్

### ఒకేరోజు బజాజ్ ఆటో షేర్లు భారీగా పతనం




ట్రేడింగ్‌లో గురువారం బజాజ్ ఆటో షేర్లు భారీగా పతనమయ్యాయి. దాదాపు 13శాతానికిపైగానే నష్టపోయాయి. కరోనా మహమ్మారి అంటే మార్చి 2020 తర్వాత కంపెనీకి చెందిన షేర్లు ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. కంపెనీ షేర్లు పడిపోవడానికి ప్రధాన కారణం పండుగ సీజన్‌లో అంచనా వేసిన దానికంటే తక్కువ అమ్మకాలు సాగడమేనని తెలుస్తున్నది. మధ్యాహ్నం 3.30 గంటల వరకు కంపెనీ షేర్లు 1523.25 పాయింట్లు తగ్గి రూ.10,093.50 వద్ద ముగిసింది. బజాజ్ ఆటో షేర్ల పతనం ద్విచక్ర వాహనరంగానికి ఆందోళన కలిగించే అంశమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే, హీరో మోటాకార్ప్ షేర్లు 3.39శాతం తగ్గి రూ.5,214.95 వద్ద ముగిసింది. టీవీఎస్ మోటార్ కంపెనీ షేర్లు 3.43శాతం పతనమై రూ.2,679 వద్ద ముగిసింది. బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేశ్ బుధవారం మాట్లాడుతూ అక్టోబర్-నవంబర్ పండుగ సీజన్‌లో మోటార్ సైకిల్ విక్రయాలు ఒకటి నుంచి 2శాతం పెరుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. అయితే, ద్విచక్ర వాహన రంగం 5శాతం నుంచి 6శాతం అమ్మకాలు పెరుగుతాయని అంచనా వేయగా.. తక్కువగా పెరుగుతాయని ప్రకటించారు. ఈ క్రమంలో ఊహించినదాని కంటే తక్కువ అమ్మకాలు జరిగే జరుగుతున్నాయన్న అంచనాలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ని నిరాశకు గురిచేశాయి. కేవలం బజాజ్ ఆటో షేర్లు మాత్రమే కాకుండా హీరో మోటోకార్ప్, టీవీఎస్ మోటార్ తదితర కంపెనీల షేర్లు సైతం 5శాతం వరకు పడిపోయాయి. బజాజ్ ఆటోలో పెట్టుబడులపై ఇన్వెస్టర్లు అచితూచి వ్యవహరించగా.. మొత్తం మార్కెట్ సెంటిమెంట్‌ని ప్రభావితం చేసింది. సాధారణంగా భారతీయులు పండుగ సీజన్‌లో ద్విచక్ర వాహనాలు, కార్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తుంటారు. అయితే, ఇటీవల పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ముఖ్యంగా కూరగాయలు, పప్పుల ధరల పెరుగుదల నేపథ్యంలో జేబులపై భారీ ప్రభావం చూపుతున్నది. ఈ క్రమంలో కొనుగోలుదారులకు కొత్త వాహనాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని రిటైలర్లు ఇటీవల తమ నివేదికలో వెల్లడించారు. ఇక త్రైమాసిక ఫలితాల్లో బజాజ్ ఆటో ఇచ్చిన లాభాల వృద్ధి, మార్జిన్ సమాచారం మార్కెట్ అంచనాలకు అనుగుణంగా ఉన్నప్పటికీ.. కంపెనీ షేరు ఇప్పటికే హై వాల్యుయేషన్‌తో ట్రేడవుతుండడంతో మరింత వృద్ధికి అవకాశం లేకుండా పోయిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని.. ఈ క్రమంలో షేర్లు అమ్ముడవుతున్నాయన్నారు. ఇది కేవలం బజాజ్ ఆటోకే సవాల్ కాదని.. రాబోయే కాలంలో పరిశ్రమపై ప్రభావం చూపుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్ డోస్‌ల తయారీ 50% భారత్‌లోనే: కేంద్ర ఆరోగ్య కార్యదర్శి

భారతదేశంలో వ్యాక్సిన్ తయారీ రంగంలో అగ్రగామిగా నిలిచింది. అనేక రకాల సాంప్రదాయిక వ్యాక్సిన్‌ల ఉత్పత్తికి కేంద్రీకృతమై ఉంది. స్వయం సమృద్ధితో పాటు నికర ఎగుమతిదారుగా, వివిధ దేశాలకు వ్యాక్సిన్‌లను సరఫరా చేయడంలో ప్రపంచ అగ్రగామిగా మారింది. సాంకేతికంగా మరింత అధునాతన తయారీ ప్రక్రియలను అనుసరించే ఇతర సురక్షితమైన, సమర్థవంతమైన వ్యాక్సిన్‌లు మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. వాటి పెరుగుదల భారత దేశాన్ని ఎగుమతిపై ఆధారపడేలా చేసింది. 2000వ దశకం ద్వితీయార్థంలో ప్రభుత్వ రంగ తయారీ సామర్థ్యం తక్కువగా ఉన్నప్పుడు, దిగుమతి చేసుకున్న వ్యాక్సిన్‌లకు భారతదేశం పెద్ద మార్కెట్‌గా మారింది. ఇటీవలి వరకు ఎగుమతి ప్రతికూలంగా ప్రభావితమైంది. అంటు వ్యాధుల వల్ల సంభవించే మరణాలు, అనారోగ్యాలను తగ్గించడంలో టీకాలు క్రియాశీలకంగా మారాయి. ఇందుకోసం వినియోగించే వ్యాక్సిన్స్ అత్యంత ఖర్చుతో కూడుకున్నవి. ప్రపంచ వ్యాప్తంగా వ్యాధుల నుండి ఏటా దాదాపు 6 మిలియన్ల మరణాలను టీకాలు నిరోధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా టీకాలకు బాగా డిమాండ్ పెరిగింది. మరీ ముఖ్యంగా కరోనా తర్వాత వ్యాక్సిన్ల ప్రాముఖ్యత మరింత పెరిగింది. కంటికి కనిపించని కరోనా భూతం సృష్టిస్తున్న సమస్యలు అన్ని ఇన్నీ కావు. పిట్టల్లా ప్రాణాలు కబళించిన ఆ మహమ్మారికి విరుగు డుగా టీకాలు అందుబాటులోకి వచ్చాయి. కరోనా కలిగించిన సమస్య నుంచి రక్షించడం లో ప్రపంచానికి అత్యధిక టీకాలు అందిచిన ఘనత భారత దేశానిదే. వ్యాక్సినేషన్‌లో భారత్ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. గ్లోబల్ హెల్త్‌కేర్ ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశం చాలా కాలంగా కీలక పాత్రను పోషిస్తోంది. ఇటీవలి పరిణామాలు "ప్రపంచ ఫార్మసీ"గా దేశ ఖ్యాతిని విజయవంతంగా నిలుపుకున్నాయి. ఫార్మాస్యూ టికల్స్, హెల్త్‌కేర్ రంగాలలో దేశం ముఖ్య పాత్రను పోషిస్తోంది. గత ఏడాది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేసింది భారత్. వాటిలో సగం భారత్‌లోనే తయార య్యాయని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ తెలిపారు. తాజాగా యుఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్ నిర్వహించిన వార్షిక ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ 2024 లో ఆమె ప్రసంగించారు. భారతదేశం ఫార్మాస్యూటికల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని, మూడవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా, జనరిక్ ఔషధాల కీలక సరఫరాదారుగా ఉందని పుణ్య స్పష్టం చేశారు. భారతదేశం ఫార్మాస్యూటికల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని, మూడవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా, జనరిక్ ఔషధాల యొక్క కీలక సరఫరాదారుగా ఉందని పుణ్య చెప్పారు. ఫార్మా రంగం విజయం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు గణనీయమైన పొదుపును పెంచింది. ఇందులో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు చెప్పుకోదగ్గ సహకారం కూడా ఉందన్నారు. టీకా ఉత్పత్తిలో భారతదేశ వాటాను మాత్రమే కాకుండా, సరసమైన మందుల కీలక సందర్భంలో, ప్రపంచ ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో భారతదేశం పాత్రను కీలకమైందని పుణ్య పేర్కొన్నారు. కేవలం ఒక్క సంవత్సరంలోనే నాలుగు బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేయగల భారతదేశ సామర్థ్యం చిన్నదేమీ కాదు. ఈ సాఫల్యం భారతదేశ పారిశ్రామిక సామర్థ్యాన్ని, రవాణా సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా -19 మహమ్మారి, ఇతర ప్రజారోగ్య సవాళ్ల నేపథ్యంలో. వ్యాక్సిన్‌ల వేగవంతమైన ఉత్పత్తి చేసి ప్రపంచానికి అందించిన ఘటన భారత్‌ది. చారిత్రాత్మకంగా, భారతదేశ ఔషధ పరిశ్రమ జనరిక్ ఔషధాలను ఉత్పత్తి చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. యునైటెడ్ స్టేట్స్ వెలుపల అత్యధిక సంఖ్యలో -ఆమోదించిన ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లతో, భారతదేశం ప్రపంచ సరఫరాలో విశ్వసనీయ




భాగస్వామి. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ ప్రదాతగా దాని పాత్రను మరింత ధృవీకరిస్తూ ప్రపంచానికి వ్యాక్సిన్‌లు అవసరమైనప్పుడు సమర్థవంతంగా స్పందించడానికి ఈ బలమైన పునాది భారతదేశం. ఇక పరిమిత ఆరోగ్య సంరక్షణ బడ్జెట్‌లతో అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం, భారతదేశం జెనరిక్ మందులు ఖరీదైన బ్రాండెడ్ ఔషధాలకు ప్రాణాలను రక్షించే ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను ఉత్పత్తి చేయడం ద్వారా, అవసరమైన ఔషధాలను కొనుగోలు చేయలేని మిలియన్ల మంది ప్రజలకు అందుబాటులో ఉండేలా భారతదేశం మెడిసిన్ ప్రాణదాతగా నిలుస్తున్నాయి. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సంరక్షణను అందించడానికి ప్రపంచ ప్రయత్నంలో ఈ సహకారం ముఖ్యమైన అంశం. అలాగే ఆరోగ్య సంరక్షణలో భారతదేశం-యుఎస్ భాగస్వామ్యం ఉమ్మడి ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి సహకార ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు పుణ్య పేర్కొన్నారు.

## భారత్‌లో గరిష్ఠానికి పసిడి ధరలు

భారత్‌లో బంగారం ధరలు గురువారం చరిత్రలో తొలిసారిగా ఆల్‌టైమ్ హైకి చేరుకున్నది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజిలో పది గ్రాముల బంగారం ధర రూ.76,899 వద్ద ట్రేడవుతున్నది. అయితే, బంగారం పెరుగుదలను కారణాలు అనేకం ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇందులో ప్రధానంగా సెంట్రల్ బ్యాంకుల వైఖరి, బాండ్ ఈల్డ్‌లను తగ్గించడం, పెరిగిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కారణాలని పేర్కొంటున్నారు. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ మాట్లాడుతూ బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి చేరుకునేందుకు సెంట్రల్ బ్యాంకుల దృక్పథం, బాండ్ ఈల్డ్‌ల తగ్గింపుతో బులియన్ మార్కెట్‌లో డిమాండ్ పెరిగి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధర రూ.76,899 ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిని తాకిందన్నారు. ఫెడరల్ రిజర్వ్ ఈ ఏడాది మరోసారి వడ్డీ రేట్లను తగ్గించవచ్చని భావిస్తున్నారు. గత నెలలో వడ్డీ రేట్లలో కోత విధించిన విషయం తెలిసిందే. నవంబర్‌లోనూ 25 బేసిస్ పాయింట్లు కోత పెట్టే అవకాశం ఉందని అంచనా. ఇంకా అమెరికా అధ్యక్ష ఎన్నికలు, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యం ఉద్రిక్తతల కారణంగా బంగారం ధరలు పెరిగాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు పెరుగుతున్నాయని కొటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనాట్ చైన్‌వాలా తెలిపారు.

యూఎస్ ట్రెజరీ దిగుబడులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య కామెక్స్‌లో బంగారం ధరలు పెరిగాయన్నారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు.. లెబనాన్‌లోని హిజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడుల తర్వాత కామెక్స్‌లో బంగారం 0.5శాతం పెరిగి ఔన్స్‌కు 2,691.30 వద్ద ముగిసిందని చెప్పారు. బంగారం అదే ట్రెండ్‌ను కొనసాగిస్తే ప్రారంభ సెషన్‌లో 2,700.60 డాలర్లకు చేరుకుందన్నారు. త్వరలో జరుగబోయే అమెరికా ఎన్నికలపై అనిశ్చితి, కీలక ఆర్థిక డేటా అంచనాల కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నాయన్నారు.



# అభివృద్ధే మా లక్ష్యం



- ముని్సపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి

**మంథని టౌన్ అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** మంథని పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మునిసిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ అన్నారు. గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బోయిన్ పేటలో సి సి రోడ్లనిర్మాణపనులనుప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహాయ సహకారముతో అనేకఅభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మంథని లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే .రవి, నక్క-నాగేంద్ర శంకర్, కుర్ర లింగయ్య, కొట్టే పద్మ - రమేష్, కాయితి సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు పోల్ శివ, నరెడ్ల కిరణ్, గుండా రాజు పాల్గొన్నారు.

**ఘనంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతి..**

శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి ,వాల్మీకి చిత్రపటానికిపూలమాలలువేసినివాళులర్పించారు. ఈకార్యక్రములో మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్,వైస్ చైర్మన్ సీపతి బానయ్య , కౌన్సిలర్లు వీ.కే .రవి , కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర- శంకర్,గుండా విజయలక్ష్మి -పాపారావు, వేముల లక్ష్మి - సమ్మయ్య, కొట్టె పద్మ- రమేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**బెల్లంపల్లి అక్టోబర్ 17 (నినాదం న్యూస్)** : బెల్లంపల్లి మండలంలోని ఆకెనపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోకల రమేశ్ కుమారుడు తోకల ప్రదీప్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు.గురువారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ అధిష్టానం అన్నివేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఆయన వెంట మాజీ జడ్ పి వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ,నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమ్మర లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీలు



**ధర్మారం అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** ఈ రోజు ధర్మారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఐనాల ప్రవీణ్ కుమార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి,అధ్యక్షతన 14 వ విడత సామాజిక తనిఖికి గాను మండలంలోని ఈజీఎస్ సిబ్బంది , పంచాయతీ కార్యదర్శి లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎస్ఆర్పి, డి ఆర్ పి లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఏపీ డి సత్యనారాయణ డి వి ఓ కొమురయ్య ఎం పి ఓ రమేష్ , పంచాయతీరాజ్ ఏఈ, రాజశేఖర్ , ఏ పి ఓ రవి, ఎస్ ఆర్ పి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.ఇట్టి సామాజిక తనిఖీ రేపటి నుండి 26వ తేది వరకు అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి తనిఖీ నివేదిక తయారు చేయ లని ఎంపీ ఓ ప్రదీప్ కుమార్ ఆదేశించారు.

## మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా శక్తి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 17 నినాదం న్యూస్ :** మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార అంశాలలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలో క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లను ఎంపిక చేసుకున్న లబ్దిదారులకు సెప్టెంబర్ 19 నుండి 28వ తేదీ వరకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ మేనేజ్మెంట్-హైదరాబాద్లో అందించిన శిక్షణ పూర్తి చేసుకున్న వారికి గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో అనేక అంశాలను పొందుపరిచి మహిళలకు అవకాశం కల్పించడంతో పాటు రుణ సదుపాయాన్ని కల్పిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, డైరీ ఫార్మ్, కోళ్ళు, చేపల పెంపకం, మీ-సేవతో పాటు వివిధ యూనిట్ల స్థాపన కొరకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల యూని ట్లను ఎంపిక చేసుకున్న లక్షెట్టిపేటకు చెందిన జమున, హాజపూ ర్ కు చెందిన జ్యోతి, ఈవెంట్ మేనేజ్మెంట్ను ఎంపిక చేసుకున్న హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన ధనలక్ష్మిలకు ధృవపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు





**సుల్తానాబాద్,అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ క్రీడా పోటీలు గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూ నియర్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా జరి గాయి.జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్14,17 బా ల బాలికల వాలీబాల్ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను జిల్లా డీవైఎస్‌వో సురేష్, సుల్తా నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు తదితరులు క్రీడాకారులను పరి చయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భం గా డివైస్ ఓ సురేష్, మున్సిప ల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ క్రీడల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. గెలుపోటములను సమానంగాతీసుకోవాల న్నారు.సుల్తానాబాద్ పట్టణం క్రీడలకు పుట్టిని ల్లు అని, గెల్లు మధుకర్ ఖో ఖో క్రీడలో అంతర్జాతీయస్థాయిలో ఆడి మన సుల్తానాబాద్ కు పెద్దపెల్లి జిల్లాకు మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చాడని,విద్యార్థులు క్రీడల పై దృష్టి సా రించి జిల్లాకు పలు పథకాలు సాధించాలని సూచించారు. మన రాష్ట్రంలో క్రీడాకారులకు ఉజ్వ ల భవిష్యత్తు ఉందని,ఉన్నత ఉద్యోగాలతో పా టు ఖరీదైన ఇళ్ల స్థలాలు మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు.సాయంత్రం కాలంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధా నం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎ స్జీఎఫ్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్,సుల్తానా బాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మూస్త్యాల రవీంద ర్, పెద్దపల్లి పేట అధ్యక్షుడు సురేందర్, కార్యద ర్శి దాసరి రమేష్, పేట రాష్ట్ర బాధ్యులు శోభ, కాంప్లెక్స్ హెచ్‌ఎం రత్నాకర్ రెడ్డి, సీనియర్ క్రీడా కారుడు కుమార్ కిషోర్,జోనల్ కార్యదర్శులు ల క్ష్మణ్, మాధురి,కడారి రవీందర్,ఫిజికల్ డైరెక్టర్స్ దాసరి ప్రసాద్, ప్రణయ్, సంధ్య, ఆసియా,హరి కృష్ణ, రాజేందర్, సత్యం, విష్ణు,అజ్జు,కుమార్,శ్రీనివాస్,కొమురయ్య, క్రీడాకారులు తదితరులు పా ల్గొన్నారు.

## 3వ రోజు కొనసాగుతున్న నిరవధిక డిగ్రీ, పీజీ కళాశాల బంద్




**సుల్తానాబాద్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పిజి కళాశాలల అసోసియేషన్ సూ చనల మేరకు శ్రీవాణి డిగ్రీ పీజీ కళశాల,సాధన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాలలకు రావ లసిన స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకా యి లు 3 సంవత్సరాల నుండి విడుదల కాకా పోవడం తో సమ్మె లో భాగంగా గురువారం అం బెడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల క రస్పాండెంట్ రేకులపల్లి శశాంక ప్రిన్సిపల్ బం డారి కమలాకర్ సాధన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ కిరణ్, నరేష్,బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కొమరం భీం పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి




**ఆసిఫాబాద్ అక్టోబర్ 17(నినాదం న్యూస్) :** జల్ జంగల్ జమీన్ కోసం ఆదివాసీ గిరిజనుల హక్కులకై పోరు చేసిన గోండు వీరుడు కొమరం భీం 84వ వర్ధంతి సందర్భంగా గురువారం రోజున ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకత్వం, ఈ సందర్భంగా టీ.ఎస్ యు.టి.ఎఫ్, జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి మాట్లాడుతూ నిజం ప్రభుత్వాన్ని గడగడలాడించే ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి కొమరం భీమ్. నీజాం నవాబు చేస్తున్న అక్రమాలు,అన్యాయాలను ఎదిరించి,నియంతృత్వ ప్రభుత్వాల మెడలు వంచే దిశగా అప్పుడు చేసిన పోరాటం నేటికీ మనందరికీ స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా, మండల నాయకత్వం నివాళులు అర్పించారు. భీమ్ కు నివాళులు అర్పించడం అంటే అయన ఆశయాలను కొనసాగిస్తూ అదే పోరాట స్ఫూర్తిని సమ సమాజ నిర్మాణం కోసం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉపాధ్యాయ వర్గంగా ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘంగా ప్రతి ఒక్కరూ ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హేమంత్ షిండే, కోశాధికారి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఊషన్న, సుభాష్, నవీన్, మండల నాయకత్వం రవి,సంతోష్, రాంటెంకి. సునీల్ కుమార్,,దేవాజీ,శ్రీనివాస, రాజన్న ,. రాజేందర్ శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**మంథని అక్టోబర్ 17( నినాదం న్యూస్)** : పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి డివిజన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తూము రవీందర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి జీవిత చరిత్రను వారి రచనల ప్రత్యేకతను రచించిన రామాయణం విశిష్ఠతను తెలిపారు. మహాకావ్యం రామాయణాన్ని రచించిన వాల్మీకి జయంతిని పండుగగా జరుపుకోవడం చాలా సంతోషకరమని వారన్నారు. ఈ కార్యక్రమం లో కార్యాలయం సిబ్బంది నాయబ్ తహశీల్దార్ సురేష్ సునంద, మరియు సీనియర్ సహాయకులు నర్సింహులు, సామ్రాని, జూనియర్ సహాయకులు, రికార్డ్ సహాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**మంథని మున్సిపల్ కార్యాలయంలో..** మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూల మాల వేసి మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ నివాళులర్పించారు. ఈ కార్యక్రములో వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, మున్సిపల్ కమీషనర్ మనోహర్ పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మంత్రి సీతక్కకు ఉద్యమకారుల వినతిపత్రం

**ఆసిఫాబాద్ అక్టోబర్ 17(నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యంత కీలకపాత్ర పోషించి తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమకారుల సంఘం నాయకులు తోట లక్ష్మణ్,బోగే ఉపేందర్,అజ్మీర బాబురావు అన్నారు. గురువారం రోజున గోలేట్లోని రాష్ట్ర మంత్రి సీతక్క గారికి ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల అత్యంత కీలకపాత్ర పోషించాలని అన్నారు, ఉద్యమాన్ని అణిచివేయాలనే కుట్రలో భాగంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసిందని అన్నారు ,ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన ప్రకారం తెలంగాణ ఉద్యమకారులకు 200 గజాల స్థలం,ఇందిరమ్మ ఇల్లు,ఫ్రీ బస్ పాస్,పెన్షన్ అలాగే ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను ముఖ్యమంత్రి తీసుకెళ్లి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల పరిధిలో పంచాయితీలు నిర్వహిస్తే చర్యలు

- మంథని ఎస్ఐ రమేష్ హెచ్చరిక



**మంథని అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** పెద్దపెల్లి జిల్లా మంథని ప్రభుత్వ విద్యా సంస్థల పరిధిలో పంచాయతీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంథని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. మంథని ప్రభుత్వ పాఠశాలలో (బాలుర) కొంత మంది పంచాయతీ దారులను పిలిచి, ప్రభుత్వ పాఠశాలలో పంచాయితీలు చేయడం ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులకు విద్యార్థినీ విద్యార్థులకు విఘాతం కలుగుతుందన్నారు. తద్వారా పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడతారని అన్నారు. ప్రభుత్వ కాలేజ్ సిబ్బందిని పిలిచి కాలేజ్ ఆవరణలో పంచాయితీలు నిర్వహిస్తే సమాచారం అందించాలన్నారు. ఇక నుంచి కాలేజీలో పంచాయతీలు నిర్వహించకుండా చూస్తామని ఎస్ఐకి హామీ ఇచ్చారు.

## కూరగాయల మార్కెట్‌కు గుండా మల్లేష్ పేరు పెట్టండి



**బెల్లంపల్లి అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల సముదాయానికి మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు నామకరణం చేయాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్,తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్ పర్సన్ లకు పట్టణ సిపిఐ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆయన ఆసిఫాబాద్,బెల్లంపల్లి ఎమ్మెల్యే గా,శాసనసభా పక్ష నేతగా అనేక సేవలు అందించారని తెలిపారు.అలాంటి నేత పేరు చిరకాలం నిలిచి పోయేలా స్థానిక నాయకులు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,రాష్ట్ర మహిళా సమాఖ్య నాయకురాలు గుండా సరోజ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ,మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,దాగం మల్లేష్,బెల్లంపల్లి మం డల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు అక్క పెల్లి బాపు,గుండా చంద్రమాణిక్యం,మేకల రాజేశం,పట్టణ పార్టీ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్,పట్టణ కోశాధికారి మంతెన రమేష్,కార్యవర్గ సభ్యులు రత్నం రాజం,బొంకూరి రామచందర్,బొల్లం తిలక్ అంబెడ్కర్,పుట్టా శ్రీనివాస్,నాయకులు రత్నం ఐలయ్య,రాయమల్లు తదితరులు ఉన్నారు

## ఆర్థిక భారం.. మూతపడ్డ కళాశాలలు

- ఆర్థిక భారంతో విద్యను అందించలేకపోతున్నాం
- నల్ల బ్యాడ్జీలతో నిరసన
- అంబేద్కర్ విగ్రహానికి వినతి
- రాష్ట్రఉపాధ్యక్షులు, జిల్లా కో-ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్



**పెద్దపల్లి,అక్టోబర్ 17(నినాదం) :** ఆర్థిక భారంతో విద్యను అందించలేక పోతున్నామని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేసింది.గురువారం నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసనను వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు,కో ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రైవేట్ కళాశాలల బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో విద్యా సంస్థలను నిరవధిక బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించడం లేదని దీంతో విద్యాసంస్థలను నడపడం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.దసరా పడగకు ముందు విడతల వారీగానైన నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఇప్పటి వరకు స్పందించ లేదన్నారు.గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్ మెంట్ తో పాటు విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ రావడం లేదన్నారు.నిరుద్యోగులు ఉపాధి కోసం విద్యాసంస్థలను స్థాపిస్తే ప్రభుత్వాలు బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నయని ఆరోపించారు. ఆర్థికంగా ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయని,ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలని కోరారు.లేని పక్షంలో రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్




**సుల్తానాబాద్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే వి డుదల చేయాలని కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ క న్వీనర్ రాసురి ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలో గురు వారం రాసురిప్రవీణ్ మాట్లాడుతూగత కొన్ని సం వత్సరాలు గా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించక పోవడంతో విద్యార్థులు తీవ్రఇబ్బందులకు గుర వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చదువు పూర్తయిన సర్టిఫికెట్లు రాకపోవడంతో విద్యార్థులు తీవ్రంగానష్టపోతున్నారనిఅన్నారు.సర్టిఫికె ట్లు,ఫీజు బకాయిలు రాక విద్యార్థులు ఉన్నత చదువుల కు దూరం అవుతున్నారని,ఉద్యోగా లు పొందలేక ఆందోళన గురవుతున్నారని తెలి పారు.రాష్టంలో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 7500 కోట్లు పైగా బ కాయిలు ఉన్నాయని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకా యిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయి ఉన్న ఫీజు రీ యింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని అన్నారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తం గా పెద్ద ఎ త్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభు త్వాన్ని హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో విభా గ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ ,వినయ్, ప్ర కాష్, రాము,కార్తీక్, సాత్విక్,విష్ణు,శ్రీనాథ్,రంజి త్, సిద్దార్థ,శివ కుమార్,మహేష్,తదితరులు పా ల్గొన్నారు.

## కార్మికుల రక్షణ పట్టించుకోని సింగరేణి యాజమాన్యం

- టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి
- 8ఏ గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు వర్ధంతి



**8 ఇంక్లైన్‌కాలనీ, అక్టోబర్ 17( నినాదం) :** సింగరేణి యాజమాన్యం బొగు ఉత్పత్తి పై శ్రద్ధ చూపడం తప్ప కార్మికుల రక్షణను పట్టించుకోవడంలేదని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి ఆరోపించారు. 2003 సంవత్సరంలో 8ఎ గని ప్రమాదంలో మృతి చెందిన గని కార్మికుల వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాదాసు రామ్మూర్తి మాట్లాడుతూ 8ఎ గని ప్రమాదం జరిగి పదిమంది కార్మికులు మృతి చెంది 20 ఏళ్లు గడిచిందన్నారు. సింగరేణిలో ప్రమాదాల పరంపర కొనసాగుతుండగా కార్మిక వర్గం భయాందోళనకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సాంకేతిక పెరిగిన ఈ రోజుల్లో ఇంకా ప్రమాదాలు జరగడం దురదృష్టకరమన్నారు. 8 ఏ గాని ప్రమాదం మృత వీరులకు ఘనంగా నివాళులర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్, బేతి చంద్రయ్య, అబ్బు శ్రీనివాసరెడ్డి, ఏఐటీయుసీ నాయకులు జిగురు రవీందర్, రాజారత్నం అన్నారావు, ఎజ్జ రాజయ్య, ఐఎన్టియుసి నాయకులు ధర్మపురి,కొత్త సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, బిఎంఎస్ నాయకులు సారంగపాణి, సిఐటియు నాయకులు ఉల్లి మొగిలి,ప్రవీణ్,కార్మికులు పాల్గొన్నారు.

## ఇద్దరు నిందితులకు జైలు శిక్ష

**సుల్తానాబాద్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్) :** కర్రలతో దాడి చేసి ఓ మహిళను గాయపరచిన కేసులో సుల్తానాబాద్ జూని యర్ సివిల్ జడ్జి దు ర్గం గణేష్ బుధవారం ఇద్దరు నేరస్థులకు సంవ త్సరం ఆరు నెలలు జైలుశిక్షతో పాటు ఐదు వం దల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ని చ్చారు. కేసు వివరా ల్లోకి వెళితే నవంబర్ 11, 2018 లో నిందితులు టపాసులు కాలుస్తూ తన ఇంటి కాంపౌండ్ లో వేసి కర్రలతో దాడి చేసి త లకు బలమైన గాయం చేసినట్లు ఓ మహిళ సు ల్తానాబాద్ పోలీ స్ స్టేషన్ లో పిర్యాదు చేయగా నిందితులపై ఐపిసి 326, 324, 506 సేక్షన్ల క్రింద కేసు నమోదు చేయనైనది. కోర్టులో విచా రణ అనంతరం బుధవారం సుల్తానాబాద్ ము న్సిపల్ పరిధి శాస్త్రీనగర్ కు చెందిన కల్వల ల క్ష్మయ్య,కల్వల వినీష్ లకు ఒక సంవత్సరం ఆ రు నెలలు జైలు శిక్ష తో పాటు ఐదు వందల రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి దుర్గం గణే ష్ తీర్పు ఇవ్వడమైనది.

## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

- ముని్సపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు
- సుల్తానాబాద్‌లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** మహనీయుల జీవితాలని ఆదర్శంగా తీసుకోవా లని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజ మల్లు. అన్నారు. మహాకవి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అ నంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ వాల్మీకి రా మాయణ రచనకు శ్రీకారం చుట్టిన ఆదికవని, ఏ కాగ్రతతో విద్యను అభ్యసించిన మహోన్నత వ్యక్తి అని అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి వే డుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించ డంఅభినందనీయమని అన్నారు.ఈ కార్యక్ర మంలో వార్డు కౌన్సిలర్లు,మేనేజర్ అలీమొద్దీన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం | తెలంగాణ
18 -10 - 2024
www.ninadam.co.in

## బోధన వృత్తి కాదు

# ఓ సామాజిక గురు తర బాధ్యత

### లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్



**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం న్యూస్):**బోధన ఒక సాధారణ వృత్తి కాదని, అది భవిష్యత్తు తరాలను నిర్మింపజేసే ఓ గురుతర బాధ్యతని విశ్రాంత ప్రిన్సిపల్, కెమిస్ట్రీ ప్రొఫెసర్ డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు బూరుగుమడ్ల గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నూతనంగా ఉపాధ్యాయులుగా విధుల్లో చేరిన ముగ్గురు ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రేపటి సమాజ నిర్మాతగా, విలువలు కలిగిన భవిష్యత్తు తరాలను తయారు చేసే మహత్తర వృత్తిలో ఇష్టపడి పని చేస్తూ కీర్తిని గడించాలని అన్నారు. బెల్, బిల్ అనే సంస్కృతికి దూరంగా ఎల్లవేళల విద్యార్థుల పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం ఫలించే విధంగా బోధన సాగాలన్నారు. నాగరిక నైతిక సమాజం ద్వారా మాత్రమే శాంతియుత సమగ్రాభివృద్ధి సుసాధ్యం అవుతుందని తెలిపారు. డిజిటల్ వెలుగుల్లో చిన్నారుల దృష్టిని చదువుల వైపు మరల్చాలని, స్మార్ట్‌ఫోన్ వాడకాన్ని పరిమితం చేస్తూ నవ సమాజ పోకడలను బోధిస్తూ ఉత్తమ బాధ్యతగల పౌరులుగా మలుచుచలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని అన్నారు. యూపిఎస్ ప్రధానో పాధ్యాయుడు మడత శ్రీనివాస్ మాట్లాడుతూ, స్కూల్‌లో నేడు ముగ్గురు నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరడంతో అన్ని తరగతుల పిల్లలకు ఉత్తమ బోధనలు అందుతాయనే ఆశాభావాన్ని కలిగించారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరిన బండారి దివ్య, గొల్లపెల్లి రాజు, గుగులోతు సంతోష్‌లను డా: బుర్ర మధుసూదన్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వరి, సుమన్ కళ్యాణి, చంద్రభాను రాజు, మధుసూదన్, రమేష్, రజనీదేవిలు పాల్గొని ముగ్గురు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

### రాష్ట్రంలో ఐదురోజులు వర్షాలు..!

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** తెలంగాణలో రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర కోస్తా, తమిళనాడులో కేంద్రీకృతమైన అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితలం ఆవర్తనం కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశకు వంగి ఉందని పేర్కొంది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఈ నెల 20 వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దాని ప్రభావంతో 22 వరకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని.. ఆ తర్వాత వాయువ దిశగా పయనిస్తూ మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది.

# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 17 (నినాదం న్యూస్):** గురువారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి మార్కెటింగ్, సహకార, సిసిఐ, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 36 వేల142 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో ఈ నెల 25 వ తేదీ వరకు పత్తి కొనుగోళ్ళ ప్రారంభించాలని ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తూనికలు కొలతలు శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిమాపక శాక ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు. యాప్‌ను రైతులు డౌన్లోడ్ చేసుకోవాలని, రైతుల ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మద్దతు ధర 7521 రూపాయలుగా ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యాప్ గురించి వ్యవసాయ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ద్వారా గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ అధికారి యాదయ్య జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు అగ్నిమాపక అధికారి వేణు లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్ జిల్లా రవాణా అధికారి జి శ్రీనివాసరావు మండలాల అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### ఆసుపత్రులలో అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 17(నినాదం):** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో గురువారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,సబ్ సెంటర్ల లో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు, కల్పించాల్సిన సౌకర్యాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రోగులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనను పంపించాలన్నారు. జిల్లాలో ఉన్న 18 పి.హెచ్.సి లకు గాను ఇప్పటి వరకు 8 పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందాయన్నారు. మిగిలిన పి.హెచ్.సిలు ఆ దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ గిరీష్ బాబు, ప్రోగ్రాం అధికారులు, పాల్గొన్నారు.

**వాల్మీకి జయంతి వేడుకలు...** మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రామాయణాన్ని రచించిన వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారన్నారు. రామాయణ గ్రంథం ద్వారా కుటుంబ వ్యవస్థ, నైతిక విలువల గురించి సమాజానికి తెలియజేశారని కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, పర్యవేక్షకులు ప్రకాష్ సునీత ,పద్మావతి, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఆకాశానికి... రంగేసినట్లు..



సంధ్యా సమయాన ఆకాశం వర్ణ శోభితమయింది. రంగులు దిద్దినట్లుగా కనిపించిన రమణీయత పకృతి ప్రేమికులకు కనువిందు చేసింది. గురువారం సాయంత్రం పెద్దపల్లి జిల్లా మంథని బొక్కల వాగు ప్రాంతంలో సాక్షాత్కరించిన ఈ దృశ్యాన్ని 'నినాదం' క్లిక్ మనిపించింది.

– కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్:

### మహర్షి వాల్మీకి ఆదికవిగా అందరికీ

# ఆదర్శనీయం


### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 17 నినాదం న్యూస్ :** రామాయణ మహాకావ్యం రూపకర్తగా, ఆదికవిగా అందరికీ సుపరిచితుడైన మహర్షి వాల్మీకి మనిషి తలుచుకుంటే ఏమైనా సాధించగలడని నిరూపించారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రాజు ఏ విధంగా పరిపాలించాలి, ప్రజలు ఏ విధంగా పరిపాలించబడాలి అనేది తెలుపడంతో పాటు కుటుంబ వ్యవస్థలో తల్లిదండ్రులు, పిల్లలు ఎలా మెదలాలి అనేది రామాయణ మహాకావ్యం ద్వారా వివరించారని తెలిపారు. తెలుగు సాహిత్యానికి వాల్మీకి చేసిన సేవలు మరువలేనివని, అటవీ తెగకు చెందిన బోయవానిగా జన్మించి రామాయణం మహా గ్రంథాన్ని 23 వేల శ్లోకాలతో, 7 ఖండములతో ఆదికావ్యంగా పూర్తి చేసి మహర్షిగా మారారని అన్నారు. మహర్షి వాల్మీకి అందరికీ ఆదర్శప్రాయుడని, మహనీయులు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ సత్ప్రవర్తనతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి. వినోదకుమార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి మారిన GAME CHANGER

### డిసెంబర్‌పై కన్నేసిన పలు సినిమాలు



సినిమాల విడుదలకు పండుగలే మెయిన్ టార్గెట్ సంవత్సరం సెకెండాఫ్‌లో దసరా, దీపావళి ముఖ్య పండుగలు. వాటిని టార్గెట్ చేసుకుని మేకర్స్ సినిమాల విడుదల ప్లాన్ చేసుకుంటారు. ఈ రెండు పండుగల తర్వాత ఓ మాదిరి చిత్రాలు విడుదలవుతాయి కానీ పెద్ద చిత్రాలను విడుదల చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. ఇకపోతే జనవరి ప్రారంభం, సంక్రాంతికి సినిమాలను భారీగా ప్లాన్ చేస్తారు. అందుకు భిన్నంగా ఇప్పుడు పరిస్థితి ఉంది. డిసెంబరులోనూ పెద్ద సినిమాలు క్యూ కడుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో క్రేజీ సినిమాలు రాబోతున్నాయి. ముఖ్యంగా డిసెం బరుపై చాలా సినిమాల గురి ఉంది. డిసెంబరు 6న 'పుష్ప 2' విడుదలకు సిద్ధమైంది. 20న 'గేమ్ ఛేంజర్' విడుదల అనుకున్నారు. కానీ వాయిదా పడింది. ఆ చిత్రం సంక్రాంతి బరిలో ఉంది. అలా గేమ్ ఛేంజర్ వాయిదా పడిందో, ఆ డేట్ పై మిగిలిన నిర్మాతలు కన్నేశారు. నాగచైతన్య 'తండేల్'ని డిసెంబరు 20న విడుదల చేయాలన్నది ఓ ప్లాన్. అయితే దీనిపై అల్లు అరవింద్ ఇంకా సరైన నిర్ణయం తీసుకోలేదు. డిసెంబరు 20న నితిన్ 'రాబిన్ హుడ్' విడుదల చేసే ఆలోచనలో ఉంది చిత్రబృందం. ఇంద్రగంటి మోహనకృష్ణ, పియదర్శి కాంబినేషన్‌లో 'సారంగపాణి' అనే ఓ సినిమా రెడీ అవుతోంది. ఈ సినిమాను డిసెంబరు 20న విడుదల చేయాలని చూస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా ఇదే డేట్‌ని ఫిక్స్ చేసింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమా రూపుదిద్దుకొంది. డిసెంబరు 21న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని చిత్రబృందం ప్రకటించేసింది. అంతే కాదు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'ను డిసెంబరు 20 లేదా 21న విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నారు. ఆగస్టు 15, వినాయక చవితి, దసరాకి చాల సినిమాలే విడుదలయ్యాయి. అయితే ఏదీ ఆశించిన రీతిలో వసూళ్లు తీసుకురాలేకపోయాయి. మళ్లీ దీపావళికి సినిమాలు వరుస కట్టాయి. డిసెంబర్‌లో క్రిస్మస్‌కు ముందు కూడా ఇలాంటి వాతావరణమే కనిపించబోతోంది. సోలోగా రావడం కంటే ఇలా పోటీ మధ్యలో వస్తేనే కిక్ ఉంటుందని నిర్మాతలు భావిస్తున్నట్లు పరిస్థితి కనిపిస్తోంది.

## ప్రదీప్ తాజా చిత్రం : అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి

యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి.. క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి.. హీరోగా మారిన వారి జాబితాలో ముందు వరుసలో ఉంటాడు ప్రదీప్ మాచిరాజు. 30 రోజుల్లో ప్రేమించటం ఎలా? సినిమాతో హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు ప్రదీప్. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రదీప్‌కు హీరోగా మంచి మార్కులే పడ్డాయి. చాలా రోజుల తర్వాత రెండో సినిమాను ప్రకటించేశాడు ఈ స్టార్ యాంకర్. ప్రదీప్ ఈ సారి పవన్ కల్యాణ్ సినిమా టైటిల్‌పైనే కన్నేశాడు. ప్రదీప్ నటిస్తోన్న తాజా చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. హీరోయిన్లు ఒకరినొకరు చూసుకుంటూ చిరునవ్వులు చిందిస్తున్న స్టిల్ నెట్టింటిని షేక్ చేస్తోంది. ఓ వైపు అందమైన ఊరు, మరోవైపు ఆయుధాలు చేత బట్టిన గ్రామస్థులు, క్లాస్ రూంలో ప్రదీప్, ఇంట్లో హీరోయిన్ కనిపిస్తున్న విజువల్స్‌తో కట్ చేసిన మోషన్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ప్రేమ కథ నేపథ్యంలో ఉండబోతుందని హింట్ ఇచ్చేసినట్టు మోషన్ పోస్టర్ చెబుతుండగా.. మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. మోంక్స్ అండ్ మంకీస్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానిక ఇఏ రాధన్ సంగీతం అందిస్తున్నాడు. నితిన్ భరత్ స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహిస్తున్నారు.



### డియర్ స్టూడెంట్స్'తో

# వస్తున్న నయన్

లేడీ సూపర్‌స్టార్ నయనతార వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'టెస్ట్ , 'మన్నాన్‌గట్టి 1960' చిత్రాలు పూర్తి చేసిన ఆమె ప్రస్తుతం 'డియర్ స్టూడెంట్స్'తో సినిమాతో బిజీ కానుంది. ఇటీవల చిత్ర బృందం ఆమెను సెట్‌లోకి ఆహ్వానించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నయన్ ఓ ఫొటో షేర్ చేశారు. కాలేజీ స్టూడెంట్స్ చుట్టూ తిరిగే ఈ వినోదాత్మక చిత్రాన్ని సందీప్ కుమార్, జార్జ్ ఫిలిప్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. నివిన్ పౌలీ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'లవ్ యాక్షన్ డ్రామా' చిత్రం తర్వాత నివిన్, నయన జంటగా నటిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో నయన విద్యా రుద్రన్ అనే టీచర్‌గా కనిపించనున్నటు సమాచారం. ప్రస్తు తం నయన జాబితాలో 'అమ్మోరు 2', 'తని ఒరువన్ 2' చిత్రాలున్నాయి.గతేడాది జవాన్, ఇరైవన్, అన్నపూర్ణ చిత్రాలతో అలరించారు నయన్.



# చిత్రసీమ అండతోనే ధైర్యంగా నిలబడ్డా

### కొండా సురేఖ వ్యాఖ్యలపై మరోమారు స్పందించిన సమంత

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సమంత మరోసారి స్పందించారు. తన వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి మాట్లాడారు. ఇటీవల చర్చనీయాంశమైన కొండా సురేఖ వ్యాఖ్యల గురించి ప్రస్తావించగా.... సమంత ఈవిధంగా స్పందించారు. 'ఈరోజు ఇక్కడ కూర్చోవడానికి ఎంతోమంది మద్దతు కారణం. చిత్రసీమకు చెందిన ప్రముఖుల ప్రేమ, నాపై వారికి ఉన్న నమ్మకమే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. వారు నాలో ధైర్యం నింపారు. కష్టాలను ఎదుర్కోవడంలో వారి మద్దతు నాకెంతో సాయపడింది. వారు నా పక్షాన నిలవకపోతే కొన్ని పరిస్థితులను అధిగమించేందుకు చాలా సమయం పట్టేది. నా చుట్టూ ఉన్నవారి నమ్మకం వల్లే సమస్యలను ఎదుర్కోగలిగాను' అని అన్నారు. ఆన్‌లైన్ ట్రోలింగ్‌లపై సమంత స్పందిస్తూ.. అలాంటి వాటి గురించి ఎక్కువ ఆలోచించను అని అన్నారు. 'ద్వేషపూరిత సందేశాలను స్వీకరించినప్పుడు వాటి ప్రభావం నాపై పడకుండా చూసుకుంటాను. దాన్ని పంపిన వారు కూడా అలాంటి బాధనే అనుభవించారేమో అని ఆలోచిస్తాను' అని తెలిపారు. ఇక తన అనారోగ్య కారణం వల్ల 'సిటాడెల్: హనీ బన్నీ'ను తిరస్కరించాలని భావించినట్లు సమంత చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో ఆమె స్పై ఏజెంట్‌గా నటించారు. దీని గురించి మాట్లాడుతూ.. దర్శకులు నన్ను ఈ సిరీస్ కోసం సంప్రదించగానే నేను చేయలేనని చెప్పాను. ఈ పాత్రను చేయగలనని నిజంగా అనుకోలేదు. దానికి సరిపోయే నలుగురు హీరోయిన్ల పేర్లను కూడా రాజ్ అండ్ డీకేకు సిఫార్సు చేశాను. వాళ్లు అయితే ఈ పాత్రకు కచ్చితంగా న్యాయం చేయగలరని చెప్పాను. నేను చేయలేనని వేడుకున్నా. అయినా వాళ్లు పట్టుబట్టి నాకోసం వేచిచూశారు. ఇప్పుడు సిరీస్ పూర్తయ్యాక ఇంత గొప్ప పాత్ర ఇచ్చిన దర్శకులకు థ్యాంక్స్ చెప్పాను. మరొకరిని తీసుకోకుండా నాతో చేయడం నా అదృష్టంగా భావించానని చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన 'సిటాడెల్: హనీ బన్నీ'లో సమంత, వరుణ్ ధావన్‌లు ప్రధానపాత్రల్లో నటించారు. నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సిరీస్ అందుబాటులో ఉండనుంది.

# త్వరలోనే పట్టాలకెక్కనున్న ఓజి

అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ సినిమాలు ఒకదానివెంట మరొకటి వరుసగా పునః ప్రారంభం అవుతున్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రీకరణ ఇప్పటికే ఊపందుకుంది. విజయవాడలో కీలక సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారు. త్వరలోనే 'ఓజీ' సెట్‌లోకీ అడుగు పెట్టనున్నారు పవన్ కల్యాణ్. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న 'ఓజీ' చిత్రీకరణని పునః ప్రారంభించినట్టు నిర్మాణ సంస్థ ప్రకటించింది. రామోజీ ఫిల్మ్‌సిటీలో కథానాయకుడు లేని కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. 'హరిహర వీరమల్లు' పూర్తయిన తర్వాత, పవన్‌కల్యాణ్ 'ఓజీ' సెట్లోకి అడుగు పెట్టనున్నారు. ఈ రెండు సినిమాలు వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఎన్నికల కారణంగా గతేడాది వీటి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. వీటితోపాటు 'ఉస్తాద్ భగత్‌సింగ్' కూడా పూర్తి చేయాల్సి ఉంది పవన్. ఆయన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, మధ్యలో సినిమాలకి సమయం కేటాయిస్తున్నారు.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741